తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 11 డిసెంబర్ 2024 | పేజీలు-19

ఇది ప్రజా పాలన కాదు..

## ప్రజా పీడిత పాలన

- చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో.. తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటే: కేటీఆర్
- రైతులను చెరబట్టారు.. పేదల ఇండ్లు కూలగొట్టారు
- రైతుబంధు ఎత్తేశారు.. రైతుభీమాకు పాతరేశారు



మీ సేవ
సులభంగా, వేగంగా

ఇక ఇంటి నుంచి

# పౌరసేవలు

- అందుబాటులోకి సరికొత్త మొబైల్ యాప్
- తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది. పౌరసేవలను మరింత సులభతరం చేయనుంది. సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి తేనుంది. దీని ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. ఈ యాప్‌తో ఇంటి వద్దే పౌర సేవలు అందనున్నాయి. తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను - మిగతా 2లో

# ఆ ఆరుగురి ఎవరు?

- అడగడుగునా అడ్డుపడుతున్న నల్గొండ నేతలు
- మంత్రివర్గ విస్తరణ అంశం రోజు రోజుకు పెండింగ్‌లో పడుతోంది
- డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు
- పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు
- డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు. పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు



నల్గొండ/హైదరాబాద్

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ అంశం రోజు రోజుకు పెండింగ్‌లో పడుతోంది. డెడ్‌లైన్ దాటుతున్నా విస్తరణపై ముఖ్యనేతలు నోరు మెదపడం లేదు. పరిపాలన చేపట్టి ఏడాది పూర్తవుతున్నా.. ఇంకా పూర్తి విస్తరణకు నోచుకోవడం లేదు. తెలంగాణ మంత్రివర్గంలో ప్రస్తుతం సీఎంతో పాటు 11 మంది మంత్రులు ఉన్నారు. క్యాబినేట్ లోకి ఇంకా ఆరుగురిని తీసుకునే అవకాశం ఉంది. ఈ ఆరుగురి ఎంపిక విషయంలో రాష్ట్ర ముఖ్యనేతలు ఇప్పటికే పలుమార్లు ఢిల్లీ పెద్దలతో చర్చలు చేశారు. కానీ సమీకరణాలు కుదరకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. - మిగతా 2లో



'ప్రజావాణి' కార్యక్రమాన్ని

# కొనసాగిస్తాం

- భట్టివిక్రమార్క స్పష్టీకరణ
- ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నాయని వెల్లడి
- ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది తమ లక్ష్యమన్న భట్టివిక్రమార్క

హైదరాబాద్

ప్రజావాణిపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది, ప్రజల అవసరాలు తీర్చాలనేది - మిగతా 2లో

# ఇక ఇంటి నుంచి పౌరసేవలు

-మొదటిపేజీ తరువాయి

ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్వర్క్తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది.ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# ఆ ఆరుగురి ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి ఉన్న ఆరు బెర్తుల కోసం ఉమ్మడి జిల్లాల వారీగా ప్రాతినిధ్యం లేని జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని క్యాబినేట్ కూర్పు చేయాలని భావించారు.ప్రధానంగా మంత్రివర్గ విస్తరణకు బ్రేక్ పడడానికి ఒకే ఒక అంశం అడ్డంకిగా మారిందంటూ కాంగ్రెస్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ పెద్దలు కొందరికి కమిట్మెంట్ ఇచ్చారు. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బాధ్యతలు ఇవ్వడంతో పాటు గెలిపించుకొని వస్తే.. మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తామనే హామీ ఇచ్చినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ హామీని నిలబెట్టుకోవాలని రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్నారు. కానీ ఈ హామీ నెరవేర్చాలంటే కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా యని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.ఉమ్మడి నల్లగొండ నుంచి ఇప్పటికే ఇద్దరు సీనియర్ నేతలు మంత్రివర్గంలో ఉన్నారు. జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు కావడం.. మళ్లీ రాజగోపాల్ రెడ్డికి ఇస్తే సామాజిక సమతూకం దెబ్బతినే ప్రమాదం ఉందని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ముగ్గురు రెడ్లు కావడం అందులోనూ కోమటిరెడ్డి ఫ్యామిలీ నుంచి ఇద్దరికి ఇచ్చినట్లవుతోంది.దీని వల్ల పొలిటికల్గా విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందనే ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నారట. అంతేకాదు అదే జిల్లా నుంచి ఇతర సామాజికవర్గాలైన బీర్ల ఐలయ్య, బాలు నాయక్ పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ కూర్పును ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంలో క్లారిటీ రావడం లేదట. మరోవైపు రాజగోపాల్ రెడ్డి నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. హామీ ఇచ్చినప్పుడు ఈ సమీకరణాలు తెల్వదా అని ప్రశ్నిస్తున్నట్లు టాక్. దీంతో పార్టీ పెద్దలు డైలమాలో పడుతున్నారు. ఈ ఒక్క రీజన్ వల్లే మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతున్నట్లు పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి వాళ్లలో ఆశలు చిగురిస్తుంటాయ్. ఆయన హస్తినా నుంచి వచ్చాక గుడ్ న్యూస్ ఏం లేదని తెలిసి.. సల్లబడిపోతారు. ఇట్ల పది సార్లు ఎదురుచూసి..ఎప్పుడైతే అప్పుడే అని అనుకుంటున్నారు. జరిగితే మాత్రం బెర్త్ దక్కేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారట. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నా..ఎమ్మెల్యేలు తమ ప్రయత్నాలు మాత్రం ఆపడం లేదన్న చర్చ జరుగుతోంది. అనుకూలంగా ఉన్న వర్గాల ద్వారా ఢిల్లీ పెద్దలతో రాయబారం నడుపుతున్నారట. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డితో టచ్ లో ఉంటూనే మరోవైపు ఢిల్లీ పెద్దలను కలిసే ప్రయత్నం చేస్తున్నారు. మంత్రివర్గంలో ఈ సారి ఎలాగైనా తమ పేరు ఉండాల్సిందేనని కొందరు సీనియర్లు పట్టుదలతో ఉన్నారట. మొత్తానికి నల్లగొండ పాలిటిక్స్ కారణంగా మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది. ఈ విషయంలో పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని బుజ్జగిస్తారా.. లేదా క్యాబినేట్లోకి తీసుకుంటారా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్గా మారింది. మంత్రివర్గ విస్తరణకు ఎప్పుడు ముహుర్తం తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడక తప్పదు

## తెలంగాణలో ఐదు రోజులపాటు రాష్ట్రపతి పర్యటన

-మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చెయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుభీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండిపడ్డారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు



జహీరాబాద్, డిసెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )

విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఝరాసంగం ఎంఈఓ శ్రీనివాస్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. 15 రోజుల్లో ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాల ఉద్యోగుల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తామని స్పష్టం చేశారు. రేపటి నుండి విధులను బహిష్కరిస్తూ,నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్టు మండల ఎంఈఓ కి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, మరియు ఝరాసంగం మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు చిరంజీవి షఫీద్దీన్, శివ, సంతోష్, లక్ష్మి సాయిలు, సమ్మెనోటీస్ అందజేయడం జరిగింది.

# జిల్లా పశు వైద్యధికారి అకస్మిక తనిఖీ




జహీరాబాద్, డిసెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అకస్మిక తనిఖీ లో భాగంగా మంగళవారం జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్.వసంత కుమారి ఝర సంగం మండల పశు వైద్య శాలలో అకస్మిక తనిఖీ నిర్వాహించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలు, పశువుల ఆరోగ్యం, మందులు, పాడి రైతుల కు అందించే సేవలు, రికార్డు ల నిర్వహణ గురించి మండల పశువైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అలాగే భార్డిపూర్ గోశాల లో ఉన్న పశువులను పర్యవేక్షించారు.మండల కేంద్రంలో అందిస్తున్న సేవలకు డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి, ఓఎస్ శివ కుమార్ అభినందించారు.

# సీఎం ఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

**-మండల అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా**

కొల్చారం (ప్రజాజ్యోతి )



సీఎం ఆర్ఎఫ్ పేదల పాలిట వరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, యువత అధ్యక్షులు సంతోష్ రావు లు పేర్కొన్నారు.కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన పి నర్సిములు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించు కొని ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన రూపాయలు 60,000/- అరవై వేలరూపాయల చెక్కును గౌరీశంకర్ గుప్తా లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంజుల కాశినాథ్, మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్, యువత అధ్యక్షులు సంతోష్ రావు, మాజీ సర్పంచ్ ఝాన్సీలక్ష్మి యాదగిరి, సందీప్,సిద్దిరాములు, సురేష్ గౌడ్,సోమ నర్సిములు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వంగ మహేందర్ రెడ్డిని గెలిపించాలి

మెదక్ (ప్రజాజ్యోతి)



రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వంగ మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ కోరారు. ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలోని నల్ల పోచమ్మ కాలనీలో సోమవారం రాత్రి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పుట్టి ఉపాధ్యాయుల సంక్షేమమే పరమావధిగా పని చేస్తుందని ఉపాధ్యాయుల కోసం ఎన్నో జీవోలుసాధించిందని ,త్వరలోనే ఉమ్మడి సర్వీస్ రూల్స్ మెరుగైన పిఆర్సి ని సాధిస్తామని తెలిపారు. తమ సంఘ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ఉపాధ్యాయునిగా 22 సంవత్సరాలు సేవలు అందించి తన ఫౌండేషన్ వి ఎం ఆర్ ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన విద్యాభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మ్యాదం వీరేందర్, దాసరి సురేష్ , శిరిగే చంద్రశేఖర్ , వడ్ల సాయిలు, కొంగటి శ్రీనివాస్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం తెలంగాణను అవమానించడమే.

**-తెలంగాణ ఉద్యమకారుడు, కొడిపల్లి ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు.**

కొల్చారం (ప్రజాజ్యోతి )




తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీసిందని తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజలకు దూరమయ్యేలా రూపురేఖలు మార్చిందని తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను వేరు చేయడం కాంగ్రెస్ పార్టీ గుర్తును జ్ఞప్తికి తెచ్చేలా అభయహస్తం చూపేలా విగ్రహాన్ని రూపొందించడం సరికాదన్నారు. వెంటనే తెలంగాణ తల్లి విగ్రహా రూపురేఖలు మార్చినందుకు తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పి యధావిధిగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకోవాలని. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో వర్షాకాలం యాసంగికి సంబంధించి రూ. 15000 జమ చేయాలని రైతు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతినెలా రూ .2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. 100% రుణమాఫీ అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రుణమాఫీ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.. వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, రైతు భీమా అమలు చేయడంతో పాటు మిగిలిన అన్ని ఆరు గ్యారంటీలు అమలు చేయాలని లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ పోరాడుతుందని అన్నారు.

# పార్టీని బలోపేతం చేయండి ఢిల్లీలో మళ్లీ అధికారం మాదే

**- మెదక్ జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఆమ్ ఆద్మీ పార్టీ డాక్టర్ సల్మాన్ రాజ్**

**- సంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు ఉమారాణి**

సంగారెడ్డి, డిసెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )




రానున్న అసెంబ్లీ ఎన్నికల ఢిల్లీలో జరిగిన నేపథ్యంలో మళ్లీ అధికారం మాదే ఆమ్ ఆద్మీ పార్టీ మెదక్ జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ సల్మాన్ రాజు అన్నారు. ఢిల్లీలో సంక్షేమ పథకాలు అనేక విధంగా అమలు చేశామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పుంజుకుంటుందని కుంటుందని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఆయన ఆరోపించారు. పార్టీ బలోపేతం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాలలో పార్టీ బలోపితం చేయాలని అదేవిధంగా సభ్యత కార్యక్రమం నిర్వ హించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సంగారెడ్డి పట్టణం చెందిన బొంగుల ఉమారాణి మహిళా అధ్యక్షురాలుగా పదవిని నియ మించారు అనంతరం ఆమెకు నియమక పత్రం అందజేశారు.

# చెయ్యి గుర్తుకోసమే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారు

- ప్రభుత్వాలు మారినప్పుడల్లా తల్లులు మారాలా....
- ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి
- రజాకార్ల పాలన తరాహాలో కాంగ్రెస్ పాలన..
- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే, యం. పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి.

మెదక్ (ప్రజాజ్యోతి )

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి విషయంలో పోటీ పడాలి కానీ విగ్రహాలు మార్చడంలో కాదనీ మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే, యం. పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి లు విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి,కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి విషయంలో పోటీ పడాలి తప్ప విగ్రహాలు మార్చడంలో కాదన్నారు. 14 సంవత్సరాల తెలంగాణ ఉద్యమానికి స్పూర్తినిచ్చిన బతుకమ్మను తీసేసి కేవలం చెయ్యి గుర్తు కోసమే తెలంగాణ అస్తిత్వమైన బతుకమ్మ, కిరీటం తీసేసి విగ్రహన్ని మార్చారన్నారు.తెలంగాణ ఉద్యమానికి స్పూర్తినిచ్చిన బతుకమ్మ ఆనవాలు లేకుండా చేశారని ఆరోపించారు. రజాకార్ల పాలన ఉద్యమ సమయంలో కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు.తెలంగాణ తల్లి దైవ స్వరూపినిగా, శక్తి స్వరూపిణిగా తీర్చిదిద్ది చర్చల తర్వాత.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆమోదం పొందిందన్నారు..చిన్న చిన్న గ్రామాలకు చెందిన వాళ్లు వివిధ సంఘాలకు చెందిన వాళ్లు చందాలు వేసుకుని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకున్నారని స్పష్టం చేశారు. దేశంలో ఆలిని మార్చిన వారిని చూసాం కానీ తల్లిని మార్చిన వారిని చూడలేదన్నారు.దానికి తేరలేపింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి కోసం తీసుకొచ్చిన జివో ను అంగీకరించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రాబోవు




కాలంలో 14 సంవత్సరాల పాటు ఉద్యమానికి స్పూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రజలు మమేకమై ఉంటారని చెప్పారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలు , సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డెక్కారని ఆరోపించారు. రైతులను నిండా ముంచుతూ ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేదు అన్నారు.విగ్రహాలు మార్చడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై దృష్టి సారించి ప్రజలకు మేలు చేయాలని కోరారు. శాసనసభ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండ కడతారన్నారు.తెలంగాణ తల్లి అంటే కేవలం ఒక పార్టీకి.. ఒక వ్యక్తికి.. సంస్థకు సంబంధించింది కాదు. మొత్తం సమస్త తెలంగాణ జాతిని జాగృత పరిచిన తల్లి తెలంగాణ తల్లి అన్నారు. ఈ ప్రభుత్వం వ్యవహారం ఎలా ఉందంటే.. బతుకమ్మ చీరెలు వద్దు.. బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు వద్దు.. అసలు బతుకమ్మనే కనపడొద్దు అన్నట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.రానున్న రోజుల్లో.. తెలంగాణ కనబడవద్దు..అవసరమైతే తెలంగాణను మాయం చేయాలనే కుట్ర కనబడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్ కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ కో కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబెర్ అహ్మద్, కౌన్సిలర్ లు భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ. మల్లేశం, కిష్టయ్య,ఆంజనేయులు రాజు, సంగ. శ్రీకాంత్, సాంబశివ రావు, ఎలక్షన్ రెడ్డి, ప్రభాకర్, సాప. సాయిలు, యాదగిరి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, మహమ్మద్, మోహన్ రాథోడ్, గట్టేష్,రుక్మాచారి, రంజిత్, కిరణ్, దశరథం, అమీర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ట్రాఫిక్ సమస్యలు, మహిళల పై చిత్తశుద్ధి కూడా చూపించలేరు

- మాజీ ఎమ్మెల్యే మహిళగా ఉన్న మహిళలకు భద్రతకల్పించడంలో విఫలం
- మహిళలను అల్లరిమూకల నుండి రక్షించేందుకు పటిష్టమైన భద్రత కల్పిస్తాం
- త్వరలోనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కా భవనం ఏర్పాటు
- ట్రాఫిక్ యంత్రాంగం పై జిల్లా ఎస్పికి ఆదేశాలు జారీ
- మెదక్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ (ప్రజాజ్యోతి )

గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెదక్ నియోజక వర్గాన్నికి ఒరగబెట్టింది ఏమీ లేదని... కనీసం మహిళా ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే మహిళలకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలో పలు కార్యక్రమాలకు విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ... గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం మెదక్ కు శనిగా దాపురించిందని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి... ఎమ్మెల్యేగా సంవత్సర కాలంలోనే ట్రాపిక్ సమస్యలు అలాగే మహిళల యొక్క భద్రతా విషయంలో గత నెల అక్టోబర్ 28 న స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాని అందించిన విషయం తెలిసిందే. కాగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో రోడ్డు ప్రమాదాలు తరుచుగా జరుగుతున్న దృష్ట్యా తక్షణమే ట్రాపిక్ పోలీస్ స్టేషన్ ను మంజూరు చేయించి ట్రాపిక్ ను కంట్రోల్ చేయించేందుకు ట్రాపిక్ పోలీసులను నియమించినట్లు



ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు మరియు ట్రాపిక్ పోలీస్ యంత్రాంగం పై ఎప్పటిక ప్పుడు పర్యవేక్షి స్తానని, అలాగే జిల్లా ఎస్పికి పలు సూచలను జారీ చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా మహిళలను అల్లరి మూకల నుండి రక్షించే ందుకు పటిష్టమైన భద్రతను కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు త్వరలోనే పక్కా బిల్డింగ్...ప్రస్తుతం పోలీస్ స్టేషన్ లో ట్రాపిక్ వింగ్ ను ఏర్పాటు చేసి ట్రాపిక్ సమస్యలను తగ్గించే దిశగా ట్రాపిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం అయినట్లు అదే విధంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాపిక్ పోలీస్ ల పాత్ర కీలకం అని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. త్వరలోనే పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు పక్కా భవనాన్ని సమకూర్చుతానని ఆయన స్పష్టం చేసారు.త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లు....మెదక్ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ తో పాటు నియోజక వర్గంలోని పలు మండలాల్లో నూతన పోలీస్ స్టేషన్ బిల్డింగ్ ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చినట్లు... దానిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. అతి త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ బిల్డింగ్ లను కూడా ఏర్పాటు చేసుకోబుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## ఈరోజు దేవరం పల్లి గ్రామంలో శాసన సభాపతి గౌ.శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్




మోమిన్ పెట్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

అదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మేరకు గ్రామ సమక్షంలో బోరు వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమాంలో దేవరంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బందయ్య గ్రామ మాజీ ఉప సర్పంచ్ అబ్రహం అమరేందర్ రెడ్డి యాదయ్యజి బిక్షపతిజిగ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

-క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో విజయలక్ష్మి



మోమిన్ పెట్ డిసెంబర్ 10( ప్రజా జ్యోతి)

మోమిన్ పెట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామీణ మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలను అట్టహాసంగా ప్రారంభమయ్యాయి ముఖ్య అతిథులుగా మండల ఎంపీడీవో వి విజయలక్ష్మి హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు ఇలాంటి పోటీలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు క్రీడలు ఆరోగ్యాన్ని క్రీడా సంస్కృతిని పెంచుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు.

## తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న ముదిరాజ్.

- చెలిమిళ్ళ ఆనందం ముదిరాజ్..

కుల్కచర్ల మండలం డిసెంబర్10 (ప్రజా జ్యోతి)..



కుల్కచర్ల మండల కేంద్రంలో తెలంగాణ రాబిన్ వుడ్ పండుగల సాయన్న అని మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ళ ఆనందం అన్నారు.. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో పండుగల సాయన్న 134 వర్ధంతి సందర్భంగా సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అన్నారు. ఒక శకం తెలంగాణ ప్రాంతంలోని మహబూబ్నగర్ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో ముచ్చెమటలు పట్టించి పేదవారికి సహాయం అందించాలని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చంద్రలింగం, చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్, శావుకు కేశవులు ముదిరాజ్, వెంకటేష్, రాములు, చెన్నయ్య, అంజి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి: మఖ్తల్ సిఐ చంద్ర శేఖర్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా మఖ్తల్ సర్కిల్ పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండిగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మక్తల్ సీఐ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో ప్రజలకు తెలిపారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో నారాయణపేట కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడును. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు,వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించు కోని సమస్యలను పరిష్కరించు కోవాలని. మరిన్ని వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించ చాల్సిందిగా సిఐ తెలిపారు.

## తల రాతలు మార్చాలి తప్ప తెలంగాణ తల్లిని మార్చడం తగదు

**– మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**

కల్వకుర్తి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల తల రాతలు మారుతాయి అనుకుంటే తెలంగాణ తల్లిని మార్చడం తగదు అని మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు పాలమూరు చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా తెలంగాణ తల్లి విగ్రహం వరకు భార్య ర్యాలీ నిర్వహించారు, అనంతరం తెలంగాణ తల్లికి బి ఆర్ఎస్ నేతలు పాలభిషేకం చేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే అందుకు భిన్నంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తనం నాడు బిఆర్ఎస్ అధినేత బి ఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారని తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మకు ప్రాధాన్య ఇచ్చేలా తెలంగాణ తల్లిని తయారు చేయించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తన అక్కాస్తో కాంగ్రెస్ తల్లిగా మార్చారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శ్రీశైలం, వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్య ప్రకాష్, బోజి రెడ్డి,సైదులు గౌడ్, బావాండ్ల మధు, తహెర్ అలి, నూనె శ్రీను, పార్టీ మాజీ సర్పంచులు వెంకటయ్య గౌడ్, రాములు, పార్టీ నాయకులు మరోజు మధు, శ్రీధర్, మూర్తి, పడకంటి శివ, గోపాల్, ప్రదీప్, వెంకటేష్, మిత్రం, మహమూద్ అలీ,డొక్కలింగం, వట్టపు కిషోర్, గణేష్, అర్షద్, తదితరులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్

**-9 మంది విద్యార్థులకు అస్వస్థత**
**-వంట మనుషుల నిర్లక్ష్యమే అంటున్న ప్రజాప్రతినిధులు**
**-ఫుడ్ పాయిజన్ పై ఆరా తీసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
**-పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారుల పరుగులు**

తాండూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం సాయిపూర్ లోని గిరిజన బాలికల వసతి గృహంలో 9 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురి అయ్యారు. ఇది గమనించిన ఇంచార్జి విశ్వకుమారి స్థానిక ఉపాధ్యాయులతో చికిత్స కోసం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. చికిత్స పొందుతున్న వారిలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు శ్రావణి, ధూళి బాయి, శైలజ, గీతా లు ఉన్నారు. భోజనం వడ్డించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ స్థానిక వసతి గృహం, పాఠశాల ఇంచార్జి వంట మనుషులను హెచ్చరించిన పట్టించుకోలేదని విద్యార్థులు చెప్తున్నారు. గిరిజన బాలికల వసతి గృహంలో పలువురు బాలికలు ఫుడ్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ తో పాటు, స్థానిక



కౌన్సిలర్లు రత్నమాల, నీరజ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్సింలు వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం అక్కడి పరిసరాలతో పాటు భోజన శాలను సైతం పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించడంలో వంట నిర్వాహకులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం

**-విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలి**
**-బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజకుమార్ డిమాండ్**

తాండూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి :

బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ పలువురు విద్యార్థులతో కలిసి తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయన్ని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి ముట్టడించడం జరిగిందని చెప్పారు. ఎన్నో ఏళ్ల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా పేద విద్యార్థులకు వచ్చే స్కాలర్షిప్ లు ఫీజ్ రియంబర్స్మెంట్ డబ్బులతో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారని చెప్పారు. అలాంటి విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా రావలసిన స్కాలర్షిప్ డబ్బులు రాకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు



ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్, జిల్లా నాయకులు గద్దం వెంకటేష్, నరేందర్, శ్రావణ్, బసంత్, పర్యాద రామకృష్ణ, మహిళా ఉపాధ్యక్ష కార్యదర్శులు అనిత, నర్సమ్మ, విజయలక్ష్మి, మంజుల, మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బిసి యువ నాయకులు రాము ముదిరాజ్, శివకుమార్, గిర్మాపూర్ రమేష్, మంతటి రాజు, తాండ్ర నరేష్, సోను మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దురా తెలంగాణ తల్లి ముద్దురా

**- మార్పు మార్పు అని తెలంగాణ తల్లిని మార్చటం సీఎం రేవంత్ రెడ్డి మూరత్వం**
**- గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి**

మోమిన్ పేట్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ తల్లి వద్దురా తెలంగాణ తల్లి ము ద్దురా మార్పు మార్పు అని తెలంగాణ తల్లిని మార్చడం సీఎం రేవంత్ రెడ్డి మూర?త్వమని గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైపాల్ రెడ్డి అన్నారు మంగళవారం మోమిన్ పెట్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్ర రాజకీయానికి నిరసనగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పిలుపుమేరకు తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి తన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక ప్రవర్తన మారటం లేదన్నారు సోనియాగాంధీని బలి దేవత అని నేడు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు చేయడానికి అనుపిస్తలేదా తెలంగాణ తల్లి గ్రామం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీస్తూ మహిళా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మా



ప్రభుత్వం అనడానికి నీకు నూరేళ్ల వచ్చిందని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవటానికి మార్చి చరిత్రని మార్చాలని కోవటం నీ మూరత్వం నీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న మీ ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి మైనార్టీ అధ్యక్షులు మహబూబాబాద్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరాములు సందీప్ శోభన్ వెంకటరెడ్డి శేఖర్ షకీల్ మచ్చేందర్ రెడ్డి కాలేజ్ అను ఇంతియాజ్ మొగులయ్య యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేయాలి

**-డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ కార్యదర్శి జి.సబిత**

నాగర్ కర్నూల్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

సమాజ నిర్మాణం కోసం ప్రతి కృషి చేయాలని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి.సబిత అన్నారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ కార్యదర్శి జి. సబితా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవహక్కుల పరిరక్షణకు హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం సాగాల్సిన కృషికి గుర్తుగా ఏటా డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం ప్రపంచమంతా పాటిస్తూ ఉందని మానవ హక్కులు అనేవి ఆర్థిక సామాజిక సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించిన సమానత్వం కుల జాతి వివక్ష మతం లేకుండా సమాజాన్ని నిర్మించాల్సిన మానవ హక్కుల పరిరక్షణకు 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి సర్వజన సమాజ హక్కుల దినంగా ఆమోదించిందన్నారు. మానవ హక్కులను మనం నిర్వహిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూడడం ముఖ్య ఉద్దేశమని,హక్కుల విధానాన్ని ప్రతి పౌరుడికి బాధ్యతలు కూడా ఉంటాయని హక్కులు బాధ్యతలు,సక్రమంగా నిర్వహిస్తే సమాజం ఎంతో సంతోషదాయకంగా ఉంటుందని మానవ హక్కుల ప్రధాన లక్ష్యం జాతి




వర్ణ లింగాకుల మత రాజకీయ ఇతర కారణాలతో వివక్ష లేని జీవితం గడపాలి క్రూరత్వం వెట్టి చాకిరీ బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ పొందడం మనం ఏ ప్రాంతంలో అయినా జీవించే హక్కు విద్య హక్కు పిల్లలకు స్వేచ్ఛ భావ ప్రకటన స్వాతంత్ర్య హక్కు ఉండాలి,ఎవరైనా మన హక్కులకు భంగం కలిగిస్తే మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేసుకోవచ్చని అందులో కమిషన్ ఉంటుందని ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవి ప్రకాష్, డిఎస్పి శ్రీనివాస్, సిఐ కనకయ్య గౌడ్, న్యాయవాదులు మధుసూదన్ రావు, ఎస్సార్ సత్యనారాయణ, శ్యాం ప్రసాద్ రావు, రాంజీ సంస్థ సిబ్బంది ఏం కేశవరెడ్డి, రాజు, బాలరాజు, వంశీ, నాగరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ ఘటన పై చర్యలు తీసుకోవాలి

నాగర్ కర్నూల్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

ఫుడ్ పాయిజన్ ఘటనపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ కు వినతిపత్రం అందించారు.నాగర్ కర్నూల్ గురుకులాలు ఫుడ్ పాయిఇజన్ కు నిలయాలుగా మారాయని ప్రభుత్వ హాస్టల్స్ గురుకులల్లో విద్యార్థులు ఉండాలంటే వణుకు పుడుతుందని నిన్న జరిగిన ఘటనలో నాగనూల్ విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారని ఇలా రోజురోజుకు జిల్లా కేంద్రంలో అనేకమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురవుతున్నారని ప్రభుత్వ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఉడికి ఉడకని పురుగులతో కూడిన రాళ్లతో కూడిన దొడ్డు బియ్యం నూకలతో కూడిన అన్నం తిని విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ప్రతి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చాలావరకు పారిశుధ్యం లోపించి తద్వారా ఈగలు దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు గురుకులాలు అనారోగ్యానికి కేరాఫ్ గా మారాయని గురుకుల పాఠశాలలు అద్దె భవనాలలో కాకుండా నూతన భవనాలలో ఏర్పాటు చేసి చేయాలని



చేయాలని,ఇలాంటి సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా డిఈఓ చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యులు గోరంట్ల సతీష్,జిల్లా అధ్యక్షుడు పరశు రాం, శివ,సల్మాన్,జితేందర్,వసీం తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

- బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ

వనపర్తి, డిసెంబరు 10 (ప్రజా జ్యోతి):

గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికార శాఖ కేంద్రం ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో పెద్దమందడి మండలంలోని జంగమాయపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పై మహిళా సంఘాలలోని మహిళలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొదుపు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలన్నీ బ్యాంకుల ద్వారా ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 5 ఏళ్ల లోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పులో భాగంగా ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను



అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పూర్తి ఆర్థిక అక్షరాస్యతను సాధించాలని కోరారు. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్స్ బాలలకు 1098, సైబర్ క్రైమ్ సంబంధించి 1930, మహిళలకు గృహహింస 181, పోలీస్ 100, వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబర్లు వాటి ఉపయోగాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, బుక్ కీపర్ సంగీత, మహిళ సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ లో గెలుపొందిన యువ నాయకులకు ఘన సన్మానం



జహీరాబాద్, డిసెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )

యువజన కాంగ్రెస్ విభాగంలో కోహీర్ మండలంలో పిచేర్యాగడి గ్రామానికి చెందిన యువ నాయకులు మండల ఉపాధ్యక్షులుగా ఎండి.అమాన్, వాగుల అవినాష్,లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు పిచేర్యాగడి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. గత రెండు నెలల క్రితం ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. యువజన కాంగ్రెస్ లో గెలుపొందడంతో యువజన కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు పేలుస్తూ.. మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన ఎండి.అమాన్, వాగుల అవినాష్,లు మాట్లాడుతూ.. మా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు తన వంతు కృషి చేస్తామని రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని పార్టీకి కట్టుబడి పని చేస్తామని అన్నారు. ఇప్పుడు జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ పిచేర్యాగడి మాజీ సర్పంచ్ - పార్టీ గ్రామ అధ్యక్షులు జి.వీర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి, రాధా కిషన్**



కొల్చారం (ప్రజా జ్యోతి ) డిసెంబర్ 10:

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తూ శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని మెదక్ జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి, రాధా కిషన్ అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడా పోటీలు గ్రామీణ స్థాయిలో యువతీ, యువకులు, మరియు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొంటారని తెలిపారు సీఎం కప్ క్రీడా పోటీలను గ్రామీణ స్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయి వరకు పాల్గొనే అవకాశాలు ఉంటాయని అన్నారు. మండల స్థాయి క్రీడా పోటీలు కబడ్డీ, కోకో, వాలీబాల్, పరుగు పందెం, మొదలగు క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో కృష్ణవేణి, మండల విద్యాధికారి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ సింగ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి )

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పలువురు కాలనీ, ప్రజలు వారి కాలనీలలో సిసిరోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, బోర్ వేల్స్ మరియు తదితర సమస్యలపై వినతి పత్రాలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఇచ్చి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.పలువురు నియోజకవర్గ ఇంచార్జ్ పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆంజనేయులు, యాదగిరి, మానెయ్య, బిక్షపతి, బ్రహ్మ చారి, మధు, ఆంజనేయులు మరియు తదితరులు పాల్గొన్నారు

# సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా నిలుస్తున్న నిరుపేదల ప్రాణాలు

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద.

-రూ.2.10 లక్షల విలువగల ఎల్.ఓ.సి. చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే...



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బతుకమ్మ బండ బస్తీకి చెందిన బి. కృష్ణ అబ్బాయి ప్రణవ్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. కాగా పెరుగుదల హార్మోన్ ( గ్రోత్ హార్మోన్) ఇంజెక్షన్ కొరకు డబ్బులు లేఖ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్ ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి ప్రభుత్వం ద్వారా రూ.2.10 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే తన నివాస కార్యాలయములో వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 10:

అలంపూర్ నియోజకవర్గం ఐజా మండల కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంను 25 మంది పాల్గొని బుడగ జంగాల కాలనీ లో నిర్వహించడం జరిగింది.మరియు ఎమ్మార్వో జ్యోతి కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం జి.నరసింహులు మాట్లాడుతూ,,డిసెంబర్ 10న 1948లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజు. వివక్షను అంతం చేయడం,పేదరికంపై పోరాటం చేయడం మరియు మానవ హక్కుల ఉల్లంఘన బాధితులను రక్షించడం వంటి ప్రధాన అంశాలు ప్రపంచ దేశాలు ఏకగ్రీవంగా ఆరోజు ఆమోదించాయి.జీవించే హక్కు, స్వేచ్ఛ, వ్యక్తిగత భద్రత. సమానత్వం, వివక్ష-బానిసత్వం నుండి విముక్తి,హింస మరియు అవమానకరమైన పరిస్తితి నుండి విముక్తి. రాజ్యాంగ మన హక్కులు. కానీ కులవివక్షత, మహిళా వివక్షత, బాలికలు మరియు మహిళల అపహరణలు, దళితులపై దాడులు. మానభంగాలు-హత్యలు జరుగుతున్నాయి. ఆదివాసీల అటవీ హక్కుల నిర్వాసితులకు ప్రత్యామ్నాయ జీవ నోపాధి కలిగించక పోవడం, దళిత ఆదివాసీల రక్షణ చట్టాలు నీరు కార్చడం లాంటి అనేక మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే వున్నాయి. భూమి పైన,సహజ వనరుల పైన వీరికి హక్కు లేకపోవడం,నివాస యోగ్యమైన స్వంత ఇల్లు లేకపోవడం,విద్యా- వైద్యానికి దూరమైపోవడం,70% గా వున్న గ్రామీణ ప్రాంతాల దళిత,ఆదివాసీలతో పాటు బహుజనులు స్వంత వనరులు లేక, ఉపాధి లేక,జీవనోపాధి లేక జీవనోపాధికై పట్టణాలకు వలస పోతున్నారు.ఇవన్నీ మానవ హక్కుల ఉల్లంఘనలు కాదా . స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడచినా మాబతుకులు మారలేదు స్వంత వనరులు కలిగి, స్వేశ్చగా జీవించే హక్కు మాకు లేదా .రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని మేము ప్రభుత్వంను డిమాండ్ చేస్తు జిల్లా కలెక్టర్లు తాసిల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరుగుతుంది. డిమాండ్లు:

1.వ్యవసాయ అనుబంధ మరియు ఉపాధి హామీ కూలీలకు కనీసవేతనం రూ 850/ గా స్త్రీ పురుషులకు సమాన వేతనాలు ఇవ్వాలి

2.ఉపాధి హామీ పథకం లో జాబ్ కార్డులు కుటుంబానికి కాకుండా ప్రతి కూలీకి 200 రోజులు పని కల్పించాలి.



3.భూమి లేని పేదలకు కూలి కుటుంబానికి 3 ఎకరాల సాగు భూమి ఇవ్వాలి పీసా చట్టం అమలు చేయాలి.

4.భూ సేకరణ లో నిర్వాసితులైన రైతులు, కూలీలు,చేతి వృత్తుల వారణదరికీ నష్ట పరిహారాలతో పాటూ ప్రతి కుటుంబావికీ 3 ఎకరాల భూమి.పక్కా గృహాలు ఇవ్వాలి.

5.55 సంవత్సరాలు నిండిన మరియు ఒంటరి గ్రామీణ మహిళకు రూ.5,000/ పెన్షన్ ఇవ్వాలి

6.ప్రజా పంపిణీ ద్వారా ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యం చిరు ధాన్యాలతో పాటూ అన్ని నిత్యా వసర వస్తువులు తక్కువ ధరల్లో పంపిణీ చేయాలి.గ్యాస్ సిలెండర్ (14 కిలో) రూ 500 / కు ఇవ్వాలి

7.కూలి పని చేస్తున్న మహిళ గర్భవతుల్కు ప్రసూతి ప్రయోజనం రోజు వేతనం లెక్కగట్టి నెలకు రూ.10,000/ చొప్పు న 6 నెలలు ఇవ్వాలి.

9.అసంఘటిత కార్మికులకు వైద్య సౌకర్యం వర్తింపజేసి ఇ. ఎస్.ఐ.లో వీరి పేర్లు నమోదు చేయాలి

9.అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రతా కోడ్ వెంటనే అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయాలి.సంక్షేమ కార్డులు ఏర్పాటు చేసి పంచాయితీ

10 స్థాయిలో రిజిస్ట్రేషన్లు, దరఖాస్తులు తీసుకునే విధ కల్పించాలి

ఎస్ సి, ఎస్ టి. అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి, బాధితులకు చట్ట పరమైన పరిహారం అందించాలి.

11 పిల్లలు మరియు మహిళలు అపహరణకు గురికాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి.

12.కుల వివక్షతనూ, మహిళా వివక్షతనూ కచ్చితంగా అరికట్టాలి. వీటిన్ ఆచరించే వారిపై కటిన చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నా.ఈ కార్యక్రమంలో ఆయా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం దళిత హక్కులే మానవ హక్కులు

- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

రాయపోల్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి



మానవ హక్కుల రక్షణకు 1948 డిసెంబరు 10న ఐక్యరాజ్యసమితి సర్వజన మానవ హక్కుల ప్రకటనను ఆమోదించిన సందర్భంగా దళిత హక్కులే మానవ హక్కులు అని మంగళవారం నాడు అనంతరావు పల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమం నందు డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ డిసెంబర్ 10న 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం' జరుపుకు ంటున్నారు. ఈ ఏడాది "మన హక్కులు, మన భవిష్యత్తు" అనే నినాదం తో ఈ రోజు ను జరుపుకుంటున్న మన్నారు. మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం, కానీ అనేక సందర్భాల్లో అవి ఉల్లంఘనలకు గురవుతూ భారతదేశంలో అనాదిగా పాతుకుపోయిన కుల వ్యవస్థ, అస్పృశ్యత, అంటరానితనం వల్ల బడుగు బలహీన వర్గాలు వివక్షకు గురై, కులం ఆధారంగా మనుషులపై వివక్ష చూపడం భారతదేశంలో శతాబ్దాలుగా కొనసాగిందన్నారు. ఇప్పటికీ జైల్లో కూడా కుల వివక్షత కొనసాగుతుందని ఈ విషయాన్ని ఇటీవల సుప్రీం కోర్టు తప్పుపట్టిందన్నారు.షెడ్యూల్డ్ కులాల ఖైదీల చేతనే మరుగుదొడ్లు కడిగించడం, ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులు చేయించడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. అగ్ర కులాల ఖైదీలకు సులభమైన వంట పనులు అప్పగించడం ముమ్మాటికీ వివక్షే అవుతుందని పేర్కొన్నదన్నారు. అలాగే అనేక సంఘటనల్లో అమాయకులైన దళిత, గిరిజనులనే నేరస్థులుగా చూపిస్తూ మానవ హక్కులు ఉల్లంఘనకు గురవుతుందన్నారు. భారతదేశంలో కులం పేరుతో మానవ హక్కుల ఉల్లఘనలు ఏ మేరకు జరుగుతున్నాయో అర్థమవుతుందన్నారు. స్త్రీలు, బాలికలు, వృద్ధులపై హింస పెరుగుతున్నదని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం పట్ల భారత్‌లో మానవ హక్కులు ఏమేరకు ఉల్లంఘనకు గరౌతున్నాయి అర్థంచేసు కొవచ్చున్నారు. కమిషన్ లు మరింత సమర్థవంతం గా పని చేయాలని ప్రభుత్వాలు ప్రజా స్వామ్యిక వాతావరణాన్ని ప్రోత్సహించా లన్నారు. అప్పుడే హక్కులు కాపాడబడి, ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగల రన్నారు.ఈ కార్యక్రమంలో యాదం, కిష్టయ్య, నర్సింలు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప షాద్ నగర్ అయ్యప్ప భక్తులకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వితరణ





**- హాజరైన పలువురు అయ్యప్పలు, నాయకులు**

**నందిగామ, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):**

స్వామియే శరణం అయ్యప్ప శరణం.. అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అంటూ దిక్కులు పెక్కటిల్లేటట్టు అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదాన్ని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అందజేశారు. పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తులకు అన్న వితరణ చేశారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేసి స్వామి భక్తులకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంతో నియమనిష్ఠలతో స్వామి మాల వేసుకుని కఠినమైన దీక్ష చేపట్టిన స్వాములకు అన్న వితరణ చేయడం ఎన్నో జన్మల పుణ్యమని అన్నారు. అయ్యప్పను నమ్మినవారు ఎన్నటికీ చెడిపోరని అయ్యప్ప మాల ధరించడంతో సర్వ దరిద్రాలు పటాపంచలు అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి అభిమాని నాగరాజు స్వామి మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిని సన్మానించారు. స్వాములకు అన్న విధాన కార్యక్రమం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత కృష్ణారెడ్డి, కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, రాజు, విజయకుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, అప్పారెడ్డి గూడ వెంకట్, రైతు కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శుక్రవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

**- నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు నిశ్చల్ నారాయణం**

**- ఏఐ ఆధారిత ఏఆర్ యాప్, వీఆర్ ఆధారిత 3డీ ఈ-బుక్స్ ఆవిష్కరణ**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

విద్యను విప్లవాత్మకంగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు నిశ్చల్ నారాయణం తెలిపారు. బేగంపేటలో గల నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్స్ కార్యాలయంలో 6 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం నిశ్చల్ లెన్స్ ఏఐ ఆధారిత ఏఆర్ (ఆగ్మెంటెడ్ రియాలిటీ) యాప్, 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల కోసం వీఆర్ ఆధారిత 3డీ ఈ-బుక్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీతో సంప్రదాయ విద్య, లీనమయ్యే అభ్యాసనం మధ్య అంతరాన్ని తగ్గించనున్నామని తెలిపారు. తద్వారా విద్యార్థులు మరింతగా ప్రయోజనం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. నిశ్చల్ లెన్స్ విద్యార్థులు ఏదైనా టెక్స్టని ఎక్కడైనా స్కాన్ చేయడానికి, జీవం పోయడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు. మ్యాథ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ వంటి సబ్జెక్ట్ల కోసం రూపొందించిన ఈ యాప్ 35,000 పైగా వీడియోలు, 28,000 పైగా 3డీ యానిమేషన్‌లు, సిమ్యులేషన్‌లతో ఉంటుందన్నారు. ఇవి ఏఐ, ఏఆర్ ఆధారితం అన్నారు. ఇది వార్తా పత్రికలు, పాఠ్య పుస్తకాల వంటి సంప్రదాయ మెటీరియల్‌లను ఇంటరాక్టివ్ టూల్స్‌గా మారుస్తుందని తెలిపారు. విమర్శనాత్మక ఆలోచనతో పాటు సమస్యను పరిష్కరించడంలో సహాయపడుతుందని చెప్పారు. మిడిల్, హైస్కూల్ విద్యార్థుల కోసం ఈ యాప్ 135,000



కాన్సెప్ట్‌లు, 1.9 మిలియన్ కనెక్షన్‌ల బలమైన డేటాబేస్ ఈఎంఐ నాలెడ్జ్ గ్రాఫ్‌ను అనుసంధానిస్తుందని తెలిపారు. ఇది ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ అనుభవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల వయస్సుకు తగిన కంటెంట్‌ను మాత్రమే యాక్సెస్ చేసేలా ఇది ఆలోచనాత్మకంగా రూపొందించామని తెలిపారు. పెద్దల పర్యవేక్షణ లేకుండా సురక్షితంగా ఉపయోగించవచ్చన్నారు. వందకు పైగా పాఠశాలల్లో యాప్ బీటా వెర్షన్‌ను విజయవంతంగా పరీక్షించామన్నారు. ఇరవై వేల మంది విద్యార్థులు స్వీకరించిన నిశ్చల్ లెన్స్ విద్యలో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసిందన్నారు. నేర్చుకోవడాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి.. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఐదు సంవత్సరాల పరిశోధన తర్వాత అభివృద్ధి చేయబడిందన్నారు. నిశ్చల్ లెన్స్ ప్రతి విద్యార్థి అర చేతిలో వ్యక్తిగత ట్యూటర్‌గా పని చేస్తుందన్నారు. ఈ కంటెంట్ విస్తారమైన లైబ్రరీని అందిస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతికతను ప్రభావితం చేస్తుందని తెలిపారు. పాఠశాల పాఠ్యాంశాలతో సజావుగా ఏకీకృతం చేస్తుందన్నారు.

# సిపిఐ పార్టీ భారీ సభ్యత్వ నమోదుకు కృషి చేయాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 10(ప్రజాజ్యోతి)**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరులో సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదును భారీగా చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ కుంట్లూరు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి స్థానిక మున్సిపాలిటీ అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కుల మతాలకతీతంగా పేదల పక్షాన పోరాటాలు కొనసాగించే సిపిఐ పార్టీ సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్లూరు శాఖ కార్యదర్శి బిక్షం నాయక్, వెంకటేష్, శ్రీనివాస్, నగేష్, లింగస్వామి, మధు, సరి లాల్ నాయక్, శంకర్ నాయక్, నీలా, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి పాలాభిషేకం

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి )**



125 డివిజన్ గాజులరామారం పరిధిలోని బాలయ్య నగర్ లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంబీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లికి పూలమాలవేసి పాలభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 125 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు అడ్వకేట్ కమలాకర్ తిరుపతి యాదవ్ విజయ్ ఆసిఫ్ నాగేష్ పార్వతి చిన్న బాలయ్య నగర్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 క్రీడలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రరెడ్డి



**కీసర/డిసెంబర్/10(ప్రజా జ్యోతి)**

నాగారం పురపాలక సంఘ పరిధిలోనీ సెరినిటీ స్కూల్ గ్రౌండులో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి సీఎం కప్ 2024 క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మెరుగైన జీవితానికి క్రీడలు దోహదపడతాయని పట్టణాల నుంచి ప్రపంచానికి - విజేతలగా తెలంగాణ ను నెంబర్ వన్ క్రీడా రాష్ట్రంగా పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి,14 వ వాట్ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,15 వ వాట్ కౌన్సిలర్ ఎం వెంకట్ రెడ్డి, 18వ వార్డ్ కౌన్సిలర్ పంగ హరిబాబు, నాగారం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వివిధ స్కూల్ పిల్లలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**- చేవెళ్ల ఎమ్మార్వో బి కృష్ణయ్య**

**- ఆక్రమిత 15 గుంతల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్న ఎమ్మార్వో**

**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎమ్మార్వో బి కృష్ణయ్య అన్నారు. చేవెళ్ల మండలం గుండాల గ్రామం సర్వే నెంబర్ 153 మొత్తం విస్తీర్ణం 1-01 గుంటలు ప్రభుత్వ భూమి. నాటి ప్రభుత్వ హయాంలో అధికారులు ఈ భూమిలో కొంతమేరా పల్లె ప్రకృతి వనం ఎర్పాటు చేశారు. మిగిలిన ప్రభుత్వ భూమి కాలిగా ఉండగా ప్రక్కన సర్వే నెంబర్ 154 పట్ట దార్లు శ్రీ దాన్ శ్రీనివాస్ కుమార్ రాజా తాడి చేర్ల తండ్రి కామేశ్వర రావు మరికొందరు ఆక్రమించినట్లు ఈ మధ్య కాలంలో చేవెళ్ల మండల సర్వేయర్ చేసిన సర్వేలో తెలింది. మంగళవారం చేవెళ్ల ఎమ్మార్వో బి.కృష్ణయ్య ఆదేశాల మేరకు మండల గిర్దవరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్ రెవెన్యూ సిబ్బందితో కలసి ఆక్రమిత ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఫ్రీ క్యాస్ట్, ఇనుప కంచె తొలగించి దాదాపు 0-15 గుంటలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమిలో కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎమ్మార్వో హెచ్చరించారు.

## దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనాన్ని పరిశీలించిన కొత్త కుర్మ శివ కుమార్



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ డిసెంబర్ 14న కోకాపేట్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవన స్థలాన్ని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులా.

- అరెస్టులతో నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు.
- ఆశా వర్కర్స్ సమస్యలు ప్రభుత్వానికి పట్టవా.
- అక్రమ అరెస్టుల పట్ల సిఐటియు ఖండన.
- సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు.

సంగారెడ్డి జిల్లా ,ప్రజా జ్యోతి డిసెంబర్(10)

ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని,, ఈఎస్ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్, ఇతర చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని, లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలని చలో హైదరాబాద్ బయలుదేరిన ఆశలను, నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం సరైనది కాదని దీనిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. అరెస్టు చేసి పుల్కల్ పోలీస్ స్టేషన్లో ఉంచిన సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్స్ 20 సంవత్సరాల నుండి అనేక సేవలందిస్తున్న నేటికీ కనీస వేతనం లేదని అతి తక్కువ పారితోషకాలతో పని చేస్తుంటే మళ్ళీ అదనంగా పని పెంచుతూ వేతనాలు మాత్రం పెంచడం లేదని అన్నారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వస్తే 18 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పిన మాటను ముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకత్వం మర్చిపోయారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని ఇప్పటికే అనేక సందర్భాల్లో ప్రభుత్వానికి మంత్రులకు అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని తప్పనిసరి పరిస్థితుల్లో కమిషనర్ కార్యాలయానికి వెళ్లి బాధలు చెప్పుకుందామంటే అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన హామీ కి దిక్కు లేదా అని అన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఫిక్స్ వేతనం18 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన మాట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు చెప్పిన మాటను గుర్తు చేయడం కోసమే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టామని మాటను మర్చిపోయే ప్రభుత్వానికి ఏం చేయాలని అన్నారు. రెండు సంవత్సరాల నుండి లెప్రసీ పల్స్ పోలియో డబ్బులు చెల్లించకుండా మళ్లీ సర్వేలు చేయమని చెప్పడం సరికాదని వెంటనే పెండింగ్ డబ్బులు చెల్లించాలని లేకుంటే అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదని పోరాటాల సత్తా ఏంటో ఈ ప్రభుత్వానికి చెప్పవలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అందోల్ డివిజన్ సిఐటియు కార్యదర్శి డి విద్యాసాగర్ కృష్ణ ఆశ వర్కర్స్ విమల, విట్టబాయి, లక్ష్మి సరోజ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన తాడిపోయిన రామస్వామి




శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):

బి హెచ్ఈఎల్ టౌన్షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనందు విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. కవిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, గచ్చిబౌలి నుండి రాజనీతి శాస్త్ర విభాగపు ఆచార్యులు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...మానవ హక్కులనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 10తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమును ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం మా హక్కులు,మన భవిష్యత్తు ఇప్పుడే' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 1948 డిసెంబరు 10వ తేదీన 423 మానవ హక్కులపై తీర్మానానికి ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్.డాక్టర్ అభిజిత్ , అధ్యాపకులు వి సత్యప్రకాష్,ప్రజ్వల,జ్యోతిర్మయి విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్దన్,శివరామకృష్ణ అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో వస్తున్న మార్పులను సైద్ధాంతికంగా ఆలోచన చెయ్యాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్ డి యూసుఫ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి )




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులకు నిర్వహించడం జరిగింది. ఈ తరగతులను ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ దేశంలోనైనా కార్మికులే అధికసంఖ్యలో ఉండి ఆ దేశాల ఉత్పత్తిని పెంచి అభివృద్ధికి మూల కారకులు కార్మికులేనని కానీ ఆ ఫలితం మాత్రం కార్మికులు అనుభవిస్తలేరని పెట్టుబడిదారులు మాత్రమే అనుభవిస్తున్నారని అన్నారు. దానికి కారణం కార్మికులు కేవలం ఉత్పత్తిలో భాగస్వాములై రాజకీయంగా దూరంగా ఉండటం వల్ల, వారు సృష్టించిన సంపదను పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారని, అందుకే కార్మికులు పేద మధ్యతరగతి ప్రజలుగానే ఉంటూ పెట్టుబడిదారులు మాత్రం మరింత ధనవంతులుగా మారుతున్నారని అన్నారు. కావున కార్మికులు రాజకీయ సైద్ధాంతిక అవగాహన కలిగి ఉంటేనే కార్మికులకు తగిన ఫలితం వస్తుందని అన్నారు. కాబట్టి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో ముఖ్య నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని దానిని కార్మికవర్గం ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఇటీవల మరణించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ చిత్ర పటాలకు నివాళ్ళులు అర్పించడం జరిగింది. ఈ తరగతులకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి ప్రిన్సిపాల్ వహించగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,ఆటో యూనియన్ కార్యదర్శి కృష్ణమూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సామెల్, మునిసిపల్ నాయకులు, సిపిఐ సహాయ కార్యదర్శి దుర్గయ్య ప్రజానాట్య మండలి ప్రవీణ్, భాస్కర్, ఏఐటీయూసీ నాయకులు మహేందర్, సాయిలు, సామెల్ నర్సింహారెడ్డి, బాలాజీ, రాజకుమార్, పూర్ణచందర్, నీలిమ, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ వ్యతిరేకుల్లారా ఖబర్దార్



- మహానుభావున్ని దూషించిన రాజ్ కుమార్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి కీసర సీఐ కి వినతి
- ఆర్.జీ.కే మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాతకు కు పాలాభిషేకం

కీసర, డిసెంబర్ 10,(ప్రజా జ్యోతి)



దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్ జి కే కాలనీలో ఉన్న బస్తీ దవాఖానా ప్రక్కన గ్రౌండ్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద హేళన చేస్తూ,మహానుభావున్ని దూషించిన రాజ్ కుమార్ పై కీసర పోలీస్ స్టేషన్ లో సోమవారం సాయంత్రం మాల సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరుగింది. తక్షణమే స్పందించిన సిఐ వెంకటయ్య, ఎస్ ఐ లక్ష్మణ్ లు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం జాతీయ మాల మహానాడు సంఘం జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్,ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ, కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగరాజు, సంఘం పెద్దలు అబ్బులు, సలహాదారులు యాట రాజు, రూపా చంద్రమౌళి ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు నాగయ్య పల్లి సుజాత శ్రీనివాస్, మంగళాపూరి వెంకటేష్, కాలనీ పెద్దలు దమ్మాయిగూడ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పోతరాజు రాములు, కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కుమార్, ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నేతలు గొల్లూరి రాజు,మాల సంఘం సభ్యులు కోలాటి రాజు, రాధాకృష్ణ, మనోహర్, గౌతమ్, అప్పారావు, మనోజు, మేకల మహేందర్, అనీల్, బీఎస్ రావు, జనార్దన్, స్వామి, శంకరయ్య, మదాసి రవి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు డి ఎస్ సి ఐ ఎక్సలెన్స్ అవార్డు

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

సైబరాబాద్ ఎన్ ఏ ఎస్ ఎస్ సి ఓ ఎం-డి ఎస్ సి ఐ లో సైబరాబాద్ పోలీస్ తరపున ప్రతిష్టాత్మక డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎక్సలెన్స్ అవార్డు 2024ని అందుకున్నందుకు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, డిసిపి సైబర్ క్రైమ్స్, సైబరాబాద్, శ్రీబాల బి.ని అభినందించారు. న్యూఢిల్లీలో వార్షిక సమాచార భద్రతా సదస్సు జరిగింది.సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ,డేటా ప్రొటెక్షన్‌లో సైబర్ క్రైమ్స్ యూనిట్, సైబరాబాద్ యొక్క అత్యుత్తమ సహకారాన్ని గుర్తించి,లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల కెపాసిటీ బిల్డింగ్‌లో ఎక్సలెన్స్ కోసం డి.ఎస్.సి.ఐ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది.సైబర్ బెదిరింపులను పరిష్కరించడంలో,సైబర్ భద్రతకు భరోసా కల్పించడంలో వినూత్నమైన మరియు నిరంతర ప్రయత్నాలకు సైబరాబాద్ పోలీస్ గుర్తింపు పొందింది, దాని యొక్క అంకితమైన సైబర్ క్రైమ్స్ యూనిట్ ద్వారా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ (సిసిపిఎస్) విస్తృత శ్రేణి సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించే ప్రత్యేక విభాగం. తెలంగాణ పోలీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (టీజీపి సిసి) 2023లో స్థాపించబడిన ఈ కేంద్రం సైబర్-సురక్షిత వాతావరణాన్ని పెంపొందించడానికి పరిశ్రమ, ప్రభుత్వం,అంతర్జాతీయ వాటాదారులను ఏకం చేసే సహకార వేదికగా



పనిచేస్తుంది. సీఐఎస్ఓ కౌన్సిల్ అక్టోబరు 2023లో ప్రారంభించబడిన ఈ చొరవ, ఉద్భవిస్తున్న సైబర్ బెదిరింపులకు ప్రతిస్పందనలను బలోపేతం చేయడానికి ప్రైవేట్ రంగం నుండి సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాన్ని ఒకచోట రూపొందించారు.

# భార్యాభర్తల మధ్య గొడవ! భర్త ఆత్మహత్య

**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**



భార్యాభర్తల మధ్య గొడవ జరిగి భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల మండలం ధర్మసాగర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ గ్రామాని కి చెందిన కమ్మరి విజయ్ కుమార్ వయసు 33 సంవత్సరాలు వృత్తి టైలర్ పని చేస్తూ జీవనం కొనసాగిచ్చేవాడు. గత కొంత కాలంగా భార్య సుమలతకు విజయ్ కు గొడవలు జరుగుతున్నాయి. గొడవ జరిగిన ప్పుడల్లా చనిపోతానని బెదిరిం చేవాడు. చేవెళ్లలో సెల్ టవర్ ఎక్కి చనిపోతానని కూడా బెదిరించిన సందర్భాలు ఉన్నాయి.మంగళవారం కూడా గొడవ జరగగా అట్టి గొడవను మనసులో పెట్టుకొని క్షణికావేశంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. విజయ్ కుమార్ కి ఒక పాప ఉండగా పది రోజుల క్రితమే మరొక పాప జన్మించింది. విజయ్ కుమార్ తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# హెల్త్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి విజయవంతం

**- ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు 18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించాలి**

**- సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**

ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం నిర్ణయించిన 18 వేలు ఫిక్స్ వేతనం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఫిక్స్ వేతనం 18000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోలీసులు అరెస్టులు నిర్బంధాలు చేసిన నగరంలోని హెల్త్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేశామని అన్నారు. చెవెళ్ల డివిజన్లోని నాలుగు మండలాల ఆశా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశ కార్యకర్త సమయ చేస్తే కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 18 వేలు ఫిక్స్ వేస్తున్న నిర్ణయిస్తామని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఆశ కార్యకర్తలకు 18 వేలు వేతనం నిర్ణయిస్తామని ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే సంవత్సరమైనా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని



వెంటనే ప్రభుత్వం ఆశ కార్యకర్త సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆశ కార్యకర్తలపై టీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని వారి ప్రభుత్వంలో సమ్మె సందర్భంగా ఆశలపై అనేక అణిచివేతకు గురి చేశారని ప్రస్తుతం ఆశ కార్యకర్తల సమస్యలపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షురాలు అన్నపూర్ణ, షాబాద్ అధ్యక్షురాలు కృష్ణవేణి, మొయినాబాద్ నాయకురాలు సబిత, శంకర్పల్లి నాయకులు స్వప్న నాలుగు మండలాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ ప్రారంభం

**ముషీరాబాద్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :**

వ్యవసాయ ఉత్పత్తుల ఎన్.హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్ యొక్క రూ.47.42 కోట్ల రైట్స్ ఇష్యూ ఈనెల 5న సబ్ స్క్రిప్షన్ కొరకు ప్రారంభించబడిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాలు, ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పప్పు ధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, ఇతర వ్యవసాయ ఉత్పత్తులతో సహా వివిధ రకాల ఆహార ఉత్పత్తుల ఎగుమతిలో నిమగ్నమైందని అన్నారు. ఆన్ మార్కెట్ హక్కుల ఉపసంహరణకు ఈనెల 12 చివరి తేది కాగా రైట్స్ ఇష్యూ ఈనెల 18 ముగుస్తుందని పేర్కొన్నారు.

# సీనియర్ సిటిజన్ సమావేశంలో పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ లోని సీనియర్ సిటిజన్స్ భవన్ లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైనా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ మాట్లాడుతూ.. మాకు సహకరించి మా వెన్నంటే ఉంటూ మమ్మల్ని ముందుకు నడిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు.వారు చేసిన కృషి,సహాయం ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జయంత్ కుమార్ సార్,వేణు మోహన్ రావు, పాండు రంగయ్య,నర్సింహా రావు,కాశి విశ్వనాథ్, యాదయ్య, బుచ్చయ్య, డాక్టర్ మాణిక్ ప్రభు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం బతుకమ్మను తీసేయడంపై మండిపాటు

**-తెలంగాణ తల్లి రూపం మార్చడం దారుణం**

**-భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.కుట్రలకు పాల్పడటమే కాకుండా ప్రజాభిప్రాయన్ని పట్టించుకోవడం లేదన్నారు.సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను తాము తిరస్కరిస్తున్నామని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడం దారుణమని మండిపడ్డారు. బతుకమ్మ తెలంగాణ ప్రత్యేక పండుగ అని,అలాంటి బతుకమ్మను తొలగించి హస్తం పార్టీ గుర్తును పెట్టడంపై నిలదీశారు.ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృ తాభిషేకను నిర్వహించారు. ఈ సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్రను, కేసీఆర్ పాలన ఆనవాళ్లు లేకుండా చేయాలనే



కుటిల ప్రయత్నాలు సాగవన్నారు. విగ్రహం నమూనాను మార్చినందుకు నిరసనగా పాలాభిషేకం చేసినట్లుగా వెల్లడించారు. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం సరికాదన్నారు. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయని... కానీ పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అన్నారు. అలాంటి బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి తొలగించారని, ఇది మంచి పద్ధతి కాదని వెల్లడించారు. ప్రజల తరుపున భారాస పోరాడుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తామని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## క్రీడలతో ఉజ్వలమైన భవిష్యత్తు

- మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి
- ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- క్రీడోత్తేజంతో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభం




**యాచారం, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**

క్రీడాకారుల్లో క్రీడోత్తేజం వెల్లివిరియగా క్రీడాకారుల సందడితో క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేలా సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడల్ని యాచారం జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. నేటి ఆధునిక కాలంలో క్రీడలకు మరింత ప్రాధాన్యత పెరిగిందని చదువుతోపాటు క్రీడల్లో ఉన్నతంగా రాణించడం వల్లే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతోపాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక ఉల్లాసం, శరీర సౌష్టవం పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని వాటిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మూడు రోజుల పోటీల్లో మంగళవారం నిర్వహించిన వాలీబాల్ క్రీడల్లో బాలికల విభాగంలో యాచారం జెడ్పి హైస్కూల్ ప్రధమ స్థానం, చింతపట్ల జడ్పీ హైస్కూల్ ద్వితీయ స్థానంలో విజేతలుగా కాగా బాలుర విభాగంలో నందివనపర్తి జడ్పీ హైస్కూల్ ప్రధమ, మేడిపల్లి జడ్పీ హైస్కూల్ ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో సీఎం కప్ మండల ఇన్చార్జి పిడి మల్లేష్ హెచ్ఎం శ్రీదేవి, పీడీలు శ్రీనివాస్, భాస్కర్, టీచర్లు భోజయ్య, వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య పిఈటిలు ఇతరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం పై నుంచి జారి పడి మహిళ మృతి

**పరిగి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):**



పరిగి మండలం లక్ష్మీదేవిపల్లికి చెందిన మహిళ ఆకుకూరలు అమ్మడానికి పరిగి బయలుదేరి నారాయణ పూర్ వాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందింది. పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 9 సోమవారం లక్ష్మీదేవిపల్లికి చెందిన నిదురం లక్ష్మీ (38) అమె భర్త నిదురం రాములు తమ ద్విచక్ర వాహనం పై పరిగి లో ఆకుకూరలు అమ్మడానికి తీసుకొని బయలుదేరే క్రమంలో నారాయణ పూర్ వాగు దగ్గర నిదురం లక్ష్మీ ప్రమాదవశాత్తు జారి క్రిందపడగా తలకు తీవ్ర రక్త గాయాలు కాగా చెవి నుండి రక్తస్రావం కావడంతో వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా ఆమెను పరిగి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లి అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ కు తీసుకొని వెళ్ళాలని పరిగి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సూచించడం తో ఆమెను హైదరాబాద్ ప్రవేటు హాస్పిటల్ కు తిసుకెళ్ళగా అప్పటికే నిదురం లక్ష్మీ మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పినట్లు మృతురాలి తమ్ముడు అత్తేన బాలయ్య తెలిపాడు. తన అక్క ద్విచక్ర వాహనం పై నుంచి ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందిందని దీనిపై ఎటువంటి అనుమానాలు లేవని తెలిపాడు. అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్సై తెలిపారు.

## తెలంగాణ కవులు, కళాకారులు మేధావి వర్గం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహానికి ఇంత రాద్ధాంతం ఎందుకు..

- తెలంగాణ ఉద్యమకారుడు ఫరూక్ నగర్ మాజీ జెడ్పిటిసి పి. వెంకట్రామిరెడ్డి

**నందిగామ, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రజలకు ఆమోదయోగ్యమైన పనులు చేస్తుంటే హర్షించాలి, కానీ ద్వేషించకూడదు. ప్రతిపక్షం అంటే సలహాలు సూచనలు ఇవ్వాలి, కానీ తెలంగాణ అస్తిత్వాన్ని అవమానపరిచే విధంగా అబండాలు వేయకూడదని తెలంగాణ ఉద్యమకారుడు మాజీ జెడ్పిటిసి పి. వెంకట్రామిరెడ్డి సూచించారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సిద్ధించిన తొలినాళ్లలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో, రాష్ట్రానికి అప్పటి తొలి ముఖ్య మంత్రి కే చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా, సోనియా గాంధీ దయవల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గంటాపతంగా చెప్పారు. 2014 ఉద్యమ సమయం కంటే ముందు పెట్టినటువంటి తెలంగాణ తల్లి విగ్రహాలు తప్ప, గడచిన పదేళ్లలో ఏనాడు కూడా తెలంగాణ తల్లి విగ్రహం గురించి గానీ,రాష్ట్రంలో మరెక్కడైన కొత్త విగ్రహాలను అధికారికంగా ప్రతిష్టించాలనే ఆలోచన కూడా చేయలేదని అన్నారు. ఎందుకంటే మీరు పెట్టుకున్నట్టు విగ్రహాలు మీకే నచ్చక అధికారికంగా ప్రకటించలేదు, అధికారం మాత్రం అనుభవించారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి పాల్గొనడమే కాకుండా తన పదవికి సైతం రాజీనామా కూడా చేయడం జరిగింది, ఆనాటి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని కూడా అడ్డుకోవడం జరిగింది.ఆనాడు కాంగ్రెస్ ఎంపీలు ఎమ్మెల్యేలు సొంత ప్రభుత్వంపైనే ఒత్తిడి చేసి 2009 డిసెంబర్ 9 నాడు తెలంగాణ ప్రకటన వచ్చే విధంగా ఒత్తిడి చేశారు.వీరిలో జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి,తెలంగాణ రావడానికి కీలక పాత్ర పోషించారు.ఆనాడు ఏర్పాటుచేసిన జేఏసీ ఏర్పాటుకు కుడా జానారెడ్డి



పాత్ర ఎనలేనిది, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ లో తెలంగాణ ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను వివరించి తెలంగాణ రావడానికి ఎంతో కృషి చేశారు. సీమాంధ్ర నాయకుల కుట్రలను త్రిప్పికొట్టి, పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా సోనియాగాంధీ దయవల్ల తెలంగాణ సిద్ధించింది. తెలంగాణ తల్లి విగ్రహం కూడా కేవలం కాంగ్రెస్ నాయకుల ఆలోచన మాత్రమే కాదు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు మరియు మేధావుల అభిప్రాయం మేరకే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ప్రతిష్టించడం జరిగింది. అదేవిధంగా నిన్న జరిగిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ లో ఉద్యమకారులకు, కవులు కళాకారులకు 300 గజాల స్థలంతో పాటు, కోటి రూపాయల పారితోషికాన్ని ఇస్తామని ప్రజా పాలన ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్,నక్క బాల్ రాజ్, దిలీప్ కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, అర్జున్ లక్ష్మణ్, మాన పాటి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్ చంద్రశేఖర్





- అధికారులతో సమీక్ష ఓఎంఆర్ పద్ధతిలో గ్రూప్2 పరీక్ష.
- పరీక్షా సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు.
-జిల్లాలో 41 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు.
- 15,218 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయ్యే అవకాశం.

**సంగారెడ్డి, డిసెంబర్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : -**

గ్రూప్ 2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పోలీస్ , రెవెన్యూ ,మునిసిపల్ ,ఆరోగ్య శాఖ , పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో నిర్వహించేందుకు 41 పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం 41 పరీక్ష కేంద్రాలను ఎనిమిది రూట్ లుగా విభజించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్లు,శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చే సుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విదించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,15218 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు , డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు, నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, ఈ పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ టాయిలెట్స్, తాగునీటి వసతి , విద్యుత్ సరఫరాకు అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. సమావేశం లో ఈ అదనపు ఎస్పి సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని గాయత్రి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ నాయక్ , తాసిల్దార్ దేవదాస్, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం

- జిల్లాలో నూతనంగా 11 గ్రామ పంచాయతీల ఏర్పాటు
- పంచాయతీల సంఖ్య 658 . కు పెంపు
- ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష

సంగారెడ్డి , డిసెంబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు సమావేశం నిర్వహించారు. ఒక పోలింగ్ కేంద్రాల్లో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ప్రస్తుతం 647 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా ఏర్పాటైన మరో 11 గ్రామ పంచాయతీ కలుపుకొని మొత్తం 658 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే భవనాలు, ప్రభుత్వ భవనాలు ఉండేలా చూడాలని , ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకుంటే ప్రైవేట్ భవనాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటరుకు రెండు కిలోమీటర్ల లోపు పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేసిన ముసాయిదా దా పోలింగ్ స్టేషన్ లో జాబితా ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ తెలియజేయాలని జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించిన ఈ నెల



7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలను గ్రామపంచాయతీలో ముసాయిధి జాబితా ప్రచురించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం గ్రామపంచాయతీలు 658 మొత్తం వార్డు లు.5718.కుగాను.5732 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం పురుష ఓటర్లు42362, స్త్రీ ఓటర్లు 427739, ఇతరులు 52 మంది మొత్తం ఓటర్ లు 851420 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముసైదా ఓటర్ జాబితా రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 12వ తేదీన అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ఆయా మండలాల కు చెందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవోలు నిర్వహించే సమావేశంలో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీ పరిష్కరించనున్న జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అనంతరం 17వ తేదీన అన్ని మండలాలు గ్రామపంచాయతీలలో తుది జాబితా ప్రచురించనున్న తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి పి ఓ సాయిబాబా ,కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా ( Marxist )అహ్మద్ మాణిక్ , ఇండియా నేషనల్ కాంగ్రెస్ షేక్ తాహెర్ పాషా , మహమ్మద్ యాకుబ్ అలీ All indai Majilis - E Ittehadul Muslimeen , మల్లికార్జున్ భారత రాష్ట్ర సమితి , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లపై పోలీసులు లాటి చార్జి చేయడం సరైనది కాదు

- మహిళల మీద చేయి చేసుకోవడం దుర్మార్గమైనటువంటి పరిస్థితి

గద్వాల్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 10:

గద్వాల జిల్లా కేంద్రంలో చైతన్య మహిళా సంఘం వారు ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ,,ఆశ వర్కర్లపై పోలీసులు చేయి చేసుకోవడం ఎంత దుర్మార్గమైన పరిస్థితి అని మహిళలపై జరుగుతున్న హింస మానవ హక్కులను అణచి వేయడమే.అందుకే ప్రపంచవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింసనురూపుమాపాలని ఐక్యరాజ్యసమితి 2000 సంవత్సరం ఫిబ్రవరి 7న ఒక తీర్మానం చేసింది.అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 10 వరకు స్త్రీలపై హింసకు వ్యతిరేకంగా వివిధ దేశాల్లో మహిళల హక్కుల కోసం అనేక సంస్థలు పనిచేస్తున్నాయి. అయినా కానీ మహిళలకు,దళితులకు, మైనారిటీలకు,ఆదివాసి గిరిజనులల హక్కులు అణిచివేయబడుతూనే ఉన్నాయి.మానవ హక్కులు మహిళల హక్కులే అని నినదిస్తున్న సమయంలో వేల సంఖ్యలో ఉన్న ఆశా వర్కర్లపైపై 9వ తేదీన హైదరాబాద్ లో పోలీసులు చేసిన లాటి చార్జీని చైతన్య మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తుంది.18 వేలు జీతం పెంచుతామని రేవంత్ రెడ్డి తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నాడు. సీఎంగా పదవి బాధ్యత తీసుకున్న సంవత్సరం అయిన ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాన్ని



నిలబెట్టుకోలేకపోయాడు. అందుకు ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున తమ హెడ్ ఆఫీసు ముందు ధర్నా చేస్తున్న సమయంలో పోలీసులు వీరిని గుంజి, లాటి చార్జీ చేయడం అమానుషం దీనివల్ల ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఇది మానవహక్కుల ఉల్లంఘ నే.కావున వెంటనే ఆశ వర్కర్లపై చెయ్యి చేసుకున్న మగ పోలీసులపై చర్య తీసుకోవాలని, ఆశాలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దాన ప్రకారము వేతనాన్ని 18 వేలకు పెంచాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జయమ్మ. కార్యదర్శి రేవతి,గద్వాల శాఖ.సభ్యులు నర్సమ్మ, పార్వతి. రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, సి.ఎం.ఎస్. తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేశాడు

సిద్దిపేట ప్రజాజ్యోతి:

భూమి ఇప్పిస్తానని చెప్పి 9 లక్షల రూపాయలను తీసుకొని ఏళ్లు గడుస్తున్న భూమి ఇప్పించకపోగా, తన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినప్పటికీ, వాటిని ఇవ్వకపోవడంతో, అతను పనిచేసే ఆఫీస్ ముందు ఓ వ్యక్తి పురుగుల మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన సంఘటన సిద్దిపేట పట్టణంలో సిడిపిఓ ఆఫీస్ ముందు చోటుచేసుకుంది. సిద్దిపేట అర్బన్ మండలం, పొన్నాల గ్రామానికి చెందిన బాధితుడు నారాయణ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణంలోని సిడిపిఓ ఆఫీస్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి గా పనిచేసే శ్రీనివాస్ అనే వ్యక్తి కొద్ది సంవత్సరాల క్రితం తనకు భూమి ఇప్పిస్తానని చెప్పి, తన వద్ద నుండి తొమ్మిది లక్షల రూపాయలు తీసుకున్నాడని, సంవత్సరాలు గడుస్తున్నా భూమి ఇప్పించకపోవడంతో, మధ్యవర్తుల సమక్షంలో ఆరు లక్షలకు ఒప్పుకొని, ఆ ఒక లక్ష రూపాయలు చెల్లించినట్లు నారాయణ తెలిపారు. మిగతా ఐదు లక్షల రూపాయలు ఇవ్వమంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో అతడు పనిచేసే ఆఫీస్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలిపాడు .

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం



అడ్డాకుల, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అడ్డాకుల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం లో తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మను, కిరీటాన్ని ప్రభుత్వం తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్, సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ ఖాజాగోరి, నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, ఎలుసరి బాలరాజు, బొద్దు రమేష్, పొన్నకల్ కృష్ణయ్య, రాజు నాయక్, శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, కొండన్న, చంద్రకాంత్, మన్యం, దేవదానం, పరశురాములు శేఖర్, రవి, గాంధీ, బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారి వ్యవస్థ పై పోరాడిన ధీరుడు సాయన్న

-మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్
-ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి



కల్వకుర్తి,డిసెంబర్ 10( ప్రజా జ్యోతి):

పెత్తందారి వ్యవస్థపై రాజీ లేని పోరాటం చేసిన ప్రజా వీరుడు పండుగ సాయన్న అని మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్ అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న పోరాటయోధుడు సాయన్న అని అన్నారు. పెత్తందారి వ్యవస్థపై వ్యవస్థను తిరుగుబాటు చేసి నిరుపేదల స్వేచ్ఛ స్వతంత్రం సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గౌడుగు బాల్ చందర్, ముదిరాజ్ మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జమ్మల శ్రీకాంత్ ముదిరాజ్. శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి. నీరటి చిన్న, ముదిరాజ్ సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు మందుల బాలయ్య, కుంభం చందు, నాని,కల్వకుర్తి అధ్యక్షులు కుంభం భీమయ్య, కార్యదర్శి శ్రీనివాసులు, కుంభం కృష్ణయ్య, ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు పొలం దాస్ రామస్వామి, తాడెం జంగయ్య,పుట్ట మల్లేష్, వెల్దండ వెంకటేష్, పుట్ట మల్లేష్, పుట్ట రాజశేఖర్, జీడిపల్లి శ్రీను,ఎడ్ల శివ,సురేష్, గుండె నాయక్, సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు,

## పోచమ్మ దేవాలయానికి 50వేలు విరాళం



**కల్వకుర్తి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

శ్రీ మాత పోచమ్మ దేవాలయం నిర్మాణానికి 1 లక్ష 51వేల రూపాయలు విరాళం ప్రకటించిన తెలంగాణ మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్ఉప్పల వెంకటేష్ అందులో భాగంగా మొదటి విడతగా దేవాలయ నిర్మాణానికి దేవాలయం మంగళవారం 50 వేల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతియ, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం అధ్యక్షులు ధారమోని గణేష్, నాయకులు హనుమ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహా, సత్యం, శ్రీనివాసులు, రాజశేఖర్, బాలస్వామి, రాజు, కృష్ణయ్య, శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన మండల అధికారులు



**సిద్దిపేట(దుబ్బాక)ప్రజాజ్యోతి:**

లచ్చపేట ఆదర్శ పాఠశాలను మంగళవారం దుబ్బాక ఎంపీడీవో భాస్కర శర్మ, తహసిల్దార్ సంజీవ్ కుమార్, సిఐ శ్రీనివాస్, మున్సిపల్, కమిషనర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో అధికారుల బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగదిని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని అధికారులు స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన ఆహారాన్ని, మెరుగైన విద్యను అందించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వారిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం బుధవారం నుంచి అదే పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించే సీఎం కప్పు మండల స్థాయి క్రీడా పోటీలకు సంబంధించి, జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. వారి వెంట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చిబాబు, పిడి శైలజ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# దుబ్బాకను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

జిల్లాలోని దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం పార్టి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మనుచౌదరి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి దుబ్బాక ప్రాంత ప్రజలు రెవిన్యూ డివిజన్ కొరకు ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. దుబ్బాక గతంలో సమితిగా తాలుక కేంద్రంగా కొనసాగిందని గుర్తు చేశారు. మండల వ్యవస్థ వచ్చిన తర్వాత దుబ్బాక ప్రాంతం అభివృద్దిలో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్,గజ్వేల్ నియోజక వర్గాలు రెవిన్యూ డివిజన్లుగా అభివృద్ధి అయినాయని కాని దుబ్బాక నియోజక వర్గం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయకపోవంతో అభివృద్ధి కావడం లేదని అన్నారు. అనేక సందర్భాలలో గతంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు అనేక దుబ్బాకను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని విమర్శించారు. కావున ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను,అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోని ప్రభుత్వం దుబ్బాకను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక రెవెన్యూ డివిజన్ కోసం అసెంబ్లీలో మాట్లాడాలని కాంగ్రెస్ ప్రభుత్వం




రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తారని ఈ పోరాటాలలో రాజకీయాల కతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు పాల్గొని రెవెన్యూ డివిజన్ సాధించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చొప్పరి రవికుమార్ దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన, దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్,అక్బర్ పేట బొంపల్లి మండల కార్యదర్శి లింగంపేట ఎల్లయ్య, పార్టీ నాయకులు ఎండీ .సాదిక్,ఎండీ .సాజిద్,ప్రశాంత్, శ్రీనివాస్ ,స్వామి ,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాల గురించి అవగాహన

**సిద్దిపేట (దుబ్బాక) ప్రజాజ్యోతి :**

రామక్కపేట తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజ్ విద్యార్థినిలకు పిల్లల మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు దుబ్బాక ఎస్ఐ గంగరాజు, ప్రొబిషనరీ ఎస్ఐ మానస, సిద్దిపేట షీటీమ్ బృందం ఈ సందర్భంగా దుబ్బాక ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చదువుపై దృష్టి సాధించాలని చదువు ఉంటే జీవితంలో మనం అనుకున్న లక్ష్యం సాధించవచ్చని మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని తెలిపారు చదువుకుంటే తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుతాయని సూచించారు షీ టీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ



పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారద, ఉపాధ్యాయులు, షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే క్రీడలలో భాగస్వామ్యం కావాలి

- రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది
- త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- హుస్నాబాద్ నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు చేరాలి
- పురపాలక సంఘం ఆధ్వర్యంలో సీఎం కప్-2024 నిర్వహణ

**హుస్నాబాద్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

చదువుతోపాటు మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే విద్యార్థులు క్రీడలలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో సీఎం కప్ ప్రారంభోత్సవ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సిఎం కప్ పోటీల్లో పాల్గొంటున్న కబడ్డీ వాలీబాల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. గెలుపును నిలుపుకోవాలి.. ఓడిపోయినా వారు గెలవ డానికి ప్రయత్నం చేయాలన్నారు. కబడ్డీ, వాలీబాల్ లో గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. మనం శ్రమపడాలి చదువుతో పాటు మానసిక దృఢత్వాన్ని సాధించాలంటే మీకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొస్తుందని అందులో హుస్నాబాద్ నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు చేరాలని అందుకు పిఈటి లు కృషి చేయాలన్నారు. సౌత్ కొరియా పోయినప్పుడు అక్కడ




స్పోర్ట్స్ యూనివర్సిటీ చూసిన ఆధి చిన్న దేశమే అయినా ఒలంపిక్స్ లో 32 పథకాలు వచ్చాయన్నారు. భవిష్యత్ లో మన వాళ్ళు ఒలంపిక్స్ లో రాణించాలంటే ముందు స్టేట్, నేషనల్, ఎసియన్ గేమ్స్ ఆడాలి అక్కడ గెలవాలన్నారు. జాతీయ స్థాయిలో ఆడిన వారికి లక్ష రూపాయల బహుమానం అందిస్తామన్నారు. పిల్లలందరికీ విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం గా ఉండలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,వైస్ చైర్మన్ అనిత,సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంఈవో ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల డివిజన్ సాధనకు త్వరలో మంత్రుల బృందాన్ని కలుస్తాం

- జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్

చేర్యాల ప్రజాజ్యోతి

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం త్వరలో మంత్రుల బృందాన్ని కలుస్తామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో అందె బీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంత రాజకీయ ఆర్థిక భౌగోళిక పరిస్థితులపై త్వరలో రాష్ట్ర మంత్రుల బృందాన్ని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. సమగ్ర సమాచారంతో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు నివేదిక అందిస్తామని తెలిపారు. రెవెన్యూ డివిజన్ సాధనకు భవిష్యత్ కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈసమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, గిరి కొండల్ రెడ్డి, అందె అశోక్, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, పాకాల ఇసాక్, తడక లింగమూర్తి, ఆపుశర్ల యాదయ్య, పాల లక్ష్మీ నారాయణ, చెరుకు రమణా రెడ్డి, సుందరగిరి భాస్కర్, మేక మల్లేశం, దాసరి శ్రీకాంత్, ఈరి



భూమయ్య, చందా శ్రీకాంత్, కుడిక్యాల బాల్ మోహన్, జంగిలి యదగిరి, కర్క తిరుపతి రెడ్డి, కరెడ్ల రఘుపతి రెడ్డి, గూడ రాజిరెడ్డి, కత్తుల భాస్కర్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, ఒగ్గు తిరుపతి, పోలోజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 2 పరీక్షలు ఈ నెల 15,16 తేదీలలో నిర్వహించును అని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

గద్వాల్( ప్రజాజ్యోతి) డిసెంబర్ 10:

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలుపుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ -2 పరీక్షలను రెండు రోజుల పాటు నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10:00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెక్షన్లలో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందు ఉ.08:30 నుండి 9.30 గంటలకు మధ్యాహ్నం 2:00 నుండి 2.30 గంటలకు చేరుకోవాలని అనంతరం గేట్లను మూసి వేయడం జరుగుతుందని తెలిపారు.డిసెంబర్ 15న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్-2 హిస్టరీ,పాలిటీ అండ్ సొసైటీ,డిసెంబర్ 16న ఉదయం 10:00 నుంచి 12:30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్, మధ్యాహ్నం 3:00 నుంచి 5:30 గంటల వరకు పేపర్-4 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్షలు నిర్వహించనున్నట్టువివరించారు.అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు.ఆలస్యం అయిన వారికి ఎట్టి పరిస్థితులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని తెలిపారు.పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,9,610 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుండి తమ హాల్ టికెట్లను ఈ నెల 9వ తేదీ నుండి డౌన్ లోడ్ చేసుకోని, దానిపై తాజా పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించు కోవాల న్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు,చేతి గడియారాలు. అనుమతించడం జరగదని తెలియజేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఒరిజినల్ ఐడి కార్డుతో పరీక్ష కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ పై ముద్రించిన సూచనలను తప్పకుండా చద వాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన సూచనలను తప్పకుండా పాటించాలని తెలిపారు.



# తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడం సరైన విధానం కాదు

- పాలనా మారితే తల రాతలు మార్చాలి
- మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్

కొల్చారం (ప్రజాజ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం పథకాల అమలు విషయంలో పోటీ పడాలి తప్ప విగ్రహాలు మార్చడంలో కాదని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షులు సంతోష్ కుమార్ లు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహణ అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం నాడు మండలంలోని చిన్న ఘనపూర్, కిష్టాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు నిరసనగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, యువత అధ్యక్షులు సంతోష్ రావు, నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా విగ్రహం అగుపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు ఇష్టమైన పండుగ బతుకమ్మను తెలంగాణ తల్లి నుండి దూరం చేశారని ఆరోపించారు.ఆనాడు కెసిఆర్ తెలంగాణ తల్లి విగ్రహం అంటే ఆభరణాలతో కిరీటంతో బతుకమ్మ పట్టుకొని అమ్మవారిగా కనిపించే విధంగా విగ్రహరూపరేఖలను కవులు కళాకారులచే ఏర్పాటు చేస్తే మరి నేడు తెలంగాణ తల్లి కాంగ్రెస్ పార్టీ తల్లిగా తయారు చేసారని



ఆవేదన వ్యక్తం చేశారు. చేతిలో కనిపించే బతుకమ్మను మాయం చేసి హస్తం గుర్తు చూపించే విధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయడం ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు బూటకపు హామీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దెనెక్కారని ఇచ్చిన హామీల మాటను విస్మరించి తెలంగాణ ఆనవాలను కనిపించకుండా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్, బిఆర్ఎస్ నాయకులు కరెంట్ రాజా గౌడ్, సందీప్, వేమారెడ్డి, సిద్దిరాములు, ముత్యం ప్రవీణ్ కుమార్, మోత్కు మల్లేశం, బాగా రెడ్డి, రవీందర్, గౌరీ శంకర్,,సోమ నర్సింలు, చెన్నయ్య, భాస్కర్, సురేష్ గౌడ్, పాంద్ర వెంకటేశం, అరికెల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు మహా సామూహిక బిక్ష



సిద్దిపేట ప్రజాజ్యోతి :

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట ఇంచార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం శక్తి గార్డెన్ లో అయ్యప్ప దీక్ష స్వాములకు మహా సామూహిక భిక్ష ఏర్పాటు చేశారు. సామూహిక బిక్షకు ముందు గురు స్వామి చింతా వెంకటేశం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంతోపాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి పాటలు, సంకీర్తనలు ఆలపించారు. సుమారు 800 మంది వరకు అయ్యప్ప దీక్ష స్వాములు బిక్షలో పాల్గొని తాంబూలం స్వీకరించారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దూది శ్రీకాంత్ రెడ్డి స్వామిని గురు స్వాములు, స్వాములు అభినందించారు .ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములను అందరిని ఒకే చోటుకి చేర్చి హిందూ ఐక్యతను చాటడానికే ఈకార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమం లో పాల్గొని భిక్షను స్వీకరించిన స్వాములందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు చింత వెంకటేశం, ముస్తాబాద్ రాజు, తోట వెంకటేశం, సముద్రాల రమేష్, రూప శ్రీను, కుమార్, సుదర్శన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవీందర్, ఆంజనేయులు, రాకేష్ దేశపాండే, వేణుగోపాల్ రెడ్డి, పత్రి శ్రీనివాస్ యాదవ్, తొడుపునూరి వెంకటేశం పాల్గొన్నారు.

# కోహెడలో ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్




కోహెడ డిసెంబర్.10 (ప్రజా జ్యోతి)

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, రూ.18 వేల వేతనాన్ని పెంచాలని రాష్ట్ర కమిటీ ఛలో హైదరాబాద్ ఇచ్చిన పిలుపు మేరకు వెళ్ళకుండా పోలీసులు ఆశా కార్యకర్తలను మంగళవారం ముందస్తు అరెస్టులు చేశారు. మండల అధ్యక్షురాలు దబ్బెడ రజిత మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేసేందుకు వెళ్ళకుండా అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆమె అన్నారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ఇంటింటికి తిరుగుతూ సేవలందించామని, నిత్యం సర్వేల పేరుతో శ్రమదోపిడికి గురవుతున్నామన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శి స్తుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమకు నెలకు రూ.18 వేల వేతనాన్ని ఇవ్వాలని కోరారు. అరెస్ట్ కాబడిన వారిలో కొంకటి అశ్విని, వెల్దండి కవిత, మొగురం పద్మ, పుష్ప, వసంత, జ్యోతి, లావణ్య, ఉన్నారు.

# కాంగ్రెస్ తల్లిని తెలంగాణ సమాజం అంగీకరించదు



సిద్దిపేట (దుబ్బాక) ప్రజాజ్యోతి :

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకైన బతుకమ్మ తో కూడిన తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు కాంగ్రెస్ సర్కార్ హస్తం గుర్తుతో పోలిన కాంగ్రెస్ తల్లి విగ్రహ ఏర్పాటును తెలంగాణ సమాజం అంగీకరించబోదని..ఈ చర్య యావత్ తెలంగాణ ప్రజలను అవమానించడమేనని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర సచివాలయంలో నూతన తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్,కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం దుబ్బాక పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు పాలభిషేకం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, గన్నె భూమిరెడ్డి, ఆస స్వామి, బండి రాజు, బట్టు ఎల్లం,పర్స కృష్ణ,మండల నర్సింలు,హార్డ్ వర్కర్ పండు పలువురున్నారు.

## మందుబాబులకు.. జైలు శిక్ష విధించిన, "కోర్టు"



కోహెడ డిసెంబర్.10 (ప్రజా జ్యోతి)

మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు హుస్నాబాద్ కోర్టు తీర్పు నిచ్చింది. కోహెడ ఎస్.ఐ అభిలాష్ కథనం మేరకు.. వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ 10 మందిని, హుస్నాబాద్ కోర్టులో హాజరు పరుచగా.. వారిని విచారించిన న్యాయమూర్తి ఏ. క్రిష్ణతేజ్ 8 మందికి రూ.12,000/- జరిమానా విధించారు. అధికంగా మద్యం సేవించి, వాహనం నడిపిన రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన చింతల అనిల్ కుమార్, కోహెడ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన జేరిపోతుల ఎల్లయ్య ఇరువురికి 07 రోజులు జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, సి.డి.ఓ. వై. సంజీవ్ సూచించారు.

## అనుమాన స్పందనంగా యువత మృతి

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 10:

గద్వాల జిల్లా కేంద్రంలోని భీంనగర్ లోని ఓ ఇంట్లో బోయ పవిత్ర అనే యువతి ఉరి వేసుకునిఅనుమానాస్పదగా మృతి.కమ్మరి వినయ్ అనే యువకుడిని రెండు సంవత్సరాల క్రితం ప్రేమవివాహం చేసుకున్నట్టు సమాచారం. ఇద్దరిది మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామానికి చెందిన వారు.భర్త కమ్మరి వినయ్ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్టు ఆరోపిస్తున్న మృతురాలు బంధువులు. భర్త పై అనుమానం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు. అనుమాన స్పందంగా మృతి చెందిన విషయంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఇంకా పూర్తి వివరాలు అధికారికంగా తెలపాల్సిందిగా ఉంది.

# డిసెంబర్ 17న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

- తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తాత్రి

జహీరాబాద్, డిసెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )

పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు డీఏలు పిఆర్సి కమిటీ ప్రకటన చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి అన్ని రకాల బిల్లు లను చెల్లించాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నాలుగు దశల ఉద్యమ కార్యా చరణలో భాగంగా ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్మాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని జిల్లాలోని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జహీరాబాద్ యం.ఆర్.సి వద్ద ధర్మగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ తర్వాత మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం దారుణ మన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా నాలుగు డిఎ లో పెండింగ్లో ఉంచడం ఉద్యోగుల యొక్క జమ చేసుకున్న డబ్బులు జిపిఎఫ్ టీ ఎస్ జీఎల్ఐ లోన్ కోసం అప్లై చేసుకుని డబ్బులు కూడా విడుదల చేయకపోవడం తగదని అన్నారు. సమావేశంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వరాజ్ రాష్ట్ర



సాంస్కృతిక కార్యదర్శి నరసింహారెడ్డి జిల్లా బాధ్యులు గోపాల్, డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్ విజయ్ కుమార్, చంద్రశేఖర్, కృష్ణ, మోహన్ మల్లయ్య స్వామి మల్లేష్, ఓంకార్ స్వామి, రమేష్, సురేష్, నరేష్, శ్రీరామ్, నాగరాజ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొరాయించిన స్కూలు బస్సు ఆందోళన పడ్డ తల్లిదండ్రులు

అందోలు, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):

ఓ ప్రయివేటు పాఠశాల బస్సు మొరాయించడంతో విద్యార్థులు రోజూ వచ్చే సమయానికి ఇంటికి చేరుకోక పోవడంతో తల్లిదండ్రులు ఆందోళన పడ్డారు. జోగిపేట పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలకు చెందిన మర్వెల్లి రూటు బస్సు సాయంత్రం ఇంటికి వెల్లే సమయంలో మార్గమధ్యలో సాంకేతిక కారణాల వల్ల మొరాయించింది. బస్సు పాఠశాల నుండి బయలు దేరిన కొద్దిసేపటికే డాకూర్ వద్ద ఆగిపోయింది. ఎలాగోలా మళ్లీ స్టార్ట్ చేసి ముందుకు సాగిన బస్ నేరడిగుంట ఎక్స్ రోడ్డు దాటగానే మళ్లీ మొరాయించింది. ఇలా ఆడుతూ నేరడిగుంట వరకు వచ్చింది. అక్కడినుండి బస్ కదలకపోవడంతో మరో రూటు బస్సు వచ్చే వరకు పిల్లలు బస్సులోనే ఉన్నారు. ఒకింత ఆందోలన చెందారు. ఆగిన బస్సులో ఉన్న గూడెం, కన్సాన్ పల్లి, కేరూర్, బిజిలీపూర్, మర్వెల్లి, నాగలపల్లి గ్రామాల పిల్లలు గంటన్నర తర్వాత మరో రూటు బస్సు వచ్చి గమ్య స్థానాలకు చేర్చింది.

గతంలో ప్రమాదానికి గురైన ఆక్స్ ఫర్డ్ పాఠశాల బస్సు

గతంలో మర్వెల్లి రూటులో ఇదే ఆక్స్ ఫర్డ్ పాఠశాలకు చెందిన బస్సు బిజిలీ పూర్ వద్ద ప్రమాదానికి గురైంది. ఆ ప్రమాదంలో విద్యార్థులకు ప్రాణాపాయం తప్పినా దెబ్బలు బాగానే తగిలి విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. నిత్యం దాదాపు 40 నుండి 50 మంది విద్యార్థులతో 60 కిలోమీటర్లు నడిచే బస్సు కండీషన్ బాగుందో లేదో చెక్ చేయించడం, బస్సులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేసుకోవడం వంటి బాధ్యతలను పాఠశాల యాజమాన్యం సరిగా నిర్వర్తించకపోవడం వల్లే బస్సు లో సాంకేతిక సమస్య తలెత్తడానికి కారణం.

ప్రయివేటు పాఠశాలలపై పర్యవేక్షణ కరువు

ఫీజులు సమయానికి చెల్లించని విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం, ఆ విద్యార్థుల ను పాఠశాల తరగతుల సమయంలో నిల్చో బెట్టడం వంటి కఠిన చర్యలకు పాల్పడే ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అందించే చదువు, ప్రయాణ సౌకర్యం వంటి విషయంలో మాత్రం ఎలాంటి జాగ్రత్తలు పాటించక పోవడం. తరుచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా పై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రజల కళ్ళల్లో సంతోషం చూడాలంటే ఉద్యోగస్తులను క్రమబద్ధీకరించాలి





- మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి డిమాండు

మెదక్ (ప్రజాజ్యోతి )

ప్రజల కళ్ళల్లో సంతోషం చూడాలంటే చిన్నపాటి ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి డిమాండు చేశారు. సమ్మె బాట పట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు మంగళవారం నాడు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హన్మకొండలో దీక్ష చేస్తున్న ఉద్యోగస్తుల వద్దకు పిసిసి హోదాలో వెళ్లి మాటిచ్చి ముఖ్యమంత్రి అయ్యాక రేవంత్ రెడ్డి వారిని రోడ్ ఎక్కించారాని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ముఖ్య నేతలను ముఖ్య మంత్రి పిలిపించుకొని మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. శాసనసభ సమావేశాల లో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా కేటీఆర్, హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లానని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే విధంగా ప్రయత్నం చేస్తానని పద్మ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు ..శాసనమండలిలో కూడా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వీరి సమస్యలపై గళం ఎత్తాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ కళ్ళల్లో సంతోషం చూడడం కోసం హైడ్రా తీసుకొచ్చారని అల్లుడు కళ్ళల్లో సంతోషం చూడడం కోసం లగచర్ల లాంటి సంఘటనలు తీసుకొచ్చాడు అన్నారు.. మార్పు అంటే అభివృద్ధిలో మార్పు అనుకున్నాం కానీ విగ్రహాల మార్పు అనుకోలేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర ఆర్థిక విధానం తెలియదనీ ఆదాయ,వ్యాయలు కూడా తెలుస్తలేదు అన్నారు.. ప్రజల కళ్ళల్లో సంతోషం చూడాలంటే చిన్నపాటి ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు బట్టి.జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ కృష్ణ రెడ్డి, ఆర్కే శ్రీనివాస్, కిషోర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, పట్టణ పార్టీ కో- కన్వీనర్లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, జుబెర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కిష్టయ్య, ఎలక్షన్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్,గౌస్ గట్టేష్, రుక్మాచారి, దశరథం, కిరణ్, రంజిత్, చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో నూతన మెనూ అమల్లోకి తీసుకురావాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం**

మెదక్ (ప్రజాజ్యోతి )



డిసెంబర్–10,ప్రభుత్వ, సంక్షేమ, రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణలో. అధికారులకు చిత్తశుద్ధి అవసరం అని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.మంగళవారం ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నిర్వహణ, పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్స్ , మరుగుదొడ్ల మరమ్మత్తులు డోర్స్ ప్రతిపాదన సిద్ధం చేయడం, సంబంధిత విషయాలపై జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, మైనార్టీ సంక్షేమ అధికారి జామ్లా నాయక్,ఈఈ పంచాయతీరాజ్ నరసింహులు సంబంధిత ఆర్సిఓలు, ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, సంక్షేమ, పాఠశాలల్లో నూతన మెనూ అమల్లోకి తీసుకురావాలని, పాఠశాలల్లో సెప్టిక్ ట్యాంక్, మరుగుదొడ్లు, డోర్స్ మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదన సిద్ధం చేసి సంబంధిత హెచ్ ఓ డి లకు అందజేయాలన్నారు. వంట చేయడం, వడ్డించడం, వంట పాత్రలు పరిశుభ్రత, స్టోర్ రూమ్ మెయింటెనెన్స్ సంబంధిత విషయాలపై సిబ్బందికి గూగుల్ మీట్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ మూడు రోజులు వ్యవధిలో ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ, సంక్షేమ, ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహణలో ఆహారం నాణ్యత లోపించి ఏ ఒక్కరికి హాని జరిగిన సహించేది లేదన్నారు. ఫుడ్ పాయిజింగ్ కేసు ఒక్కటి కూడా నమోదు కాకుండా చూడాలన్నారు. పాఠశాల నిర్వహణ బాధ్యతగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేని గడువు లోపల పూర్తి చేయాలి

**- 11వ ప్రపంచ వ్యవసాయ గణనపై శిక్షణ కార్యక్రమం**

**- ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్**

మెదక్ (ప్రజాజ్యోతి )



జిల్లా డిసెంబర్–10 జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐడిఓసి హాల్లో మండల వ్యవసాయ అధికారులకు, విస్తరణాధికారులకు మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ కి 11వ ప్రపంచ వ్యవసాయ గణనపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి మాకం బద్రీనాథ్ మాట్లాడుతూ ఈ గణనను రెండు దశలలో జరుగునని. రెండవ దశలో 98 గ్రామాలలో 64 మంది విస్తరణ అధికారులు పాల్గొంటారని మరియు మూడవ దశలో 38 గ్రామాలలో ఏడు శాతం ఆధారంగా తీసుకున్న గ్రామాలలో ఇన్ పుట్ సర్వేని మూడవ దశలో 22–23 సంవత్సరం ను ఆదారం చేసుకొని మండల ప్లానింగ్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ చేస్తారని తెలిపారు.ఈ రెండవ దశలో 21- 22 ఆధార సంవత్సరం తీసుకొని ఆ సర్వే నంబర్లలో ఏ ఏ పంటలు వేశారు.వాటి దిగుబడి వివరాలను సేకరిస్తామన్నారు. ఈ వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తారని. ఈ సర్వేని గడువు లోపల పూర్తి చేయాలని సిపిఓ కోరారు. వినయ్ కుమార్ ఏడి టెక్నికల్ ప్రసంగిస్తూ ఈ సర్వే ని జాగ్రత్తగా నమోదు చేయాలని తదుపరి మాస్టర్ ట్రైనర్ రవి డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ శిబిరాన్ని కొనసాగిస్తూ మొబైల్ యాప్ ద్వారా ఏ విధంగా నమోదు చేయాలి అనేది వివరించారు వారికి మొబైల్లో నమోదు చేయడానికి కావలసిన లాగిన్సు క్రియేట్ చేసి ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వందన ఏవో, టెక్నికల్ జి సురేష్, ఎంపిఎస్ఓ పాల్గొన్నారు.

## మెదక్ వైద్య కళాశాల లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం ప్రత్యక్ష తరగతులు ప్రారంభం

**- కళాశాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ జిల్లా కేంద్రం.పిల్లకొట్యల్ లో వైద్య మెడికల్ కాలేజ్ క్యాంటీన్ మరియు హాస్టల్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు సోమవారం నుండి ప్రారంభం కానున్నట్టు తెలిపారు. వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక చొరవతో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్, క్యాంటీన్ మెస్ వసతులు కల్పించడం జరిగిందన్నారు. నిరుపేదలకు వైద్యం అందించే దిశగా ఒక మెదక్ ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వం తరఫున సంపూర్ణంగా వైద్య సేవలకు ఈ ప్రాంతవాసులు వినియోగించుకునేలాగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపర్ ఇండెంట్ రవీందర్. ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివదయాల్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్

మెదక్ (ప్రజాజ్యోతి )



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం మెదక్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులను ఈ నెల 3 న ఎన్నుకోన్నారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ఏ విటల్ మరియు సెక్రెటరీ నాగభూషణం మరియు ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను , అదనపు కలెక్టర్ నగేష్ లను కలిశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు విట్టల్ మాట్లాడుతూ గెజిటెడ్ ఉద్యోగుల యొక్క క్షేత్రస్థాయిలో సమస్యలను ఉన్నతాధికారులకు మరియు జిల్లా కలెక్టర్ వారికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోని ప్రజలకు అందే విధంగా గెజిటెడ్ ఉద్యోగులు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు సెక్రెటరీ ఇతర కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి పేకాట రాయుళ్ళ అరెస్టు




జహీరాబాద్, డిసెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ మొగుడంపల్లి మండలా పరిధిలోని చిరాగ్పల్లి పోలీస్ తేది 10.12.2024 రాత్రి సమయంలో గోవింద్ పూర్ గ్రామా శివారులో అడివి ప్రాంతంలో నమ్మదగిన సమాచారంతో పేకాట ఆడుతున్న 10 మంది పేకాట రాయుళ్ల లను జహీరాబాద్ టౌన్ సిఐ శివలింగం, చిరాక్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి వారి పోలీస్ సిబ్బందితో రైడ్ చేసి పేకాట రాయుళ్ల వద్ద నుండి రూపాయలు 142000/-, 10 సెల్ ఫోన్లు మరియు మూడు కార్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చిరాగ్ పల్లి రాజేందర్ రెడ్డి, ఎస్ఐ, తెలిపారు. గ్రామాలలో ఎవరైనా ఇలాంటి పేకాట కానీ, జూదం, మట్కా మరియు ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమ్ముు పాల్పడితే వారిపై కటినమైన చర్య తీసుకోబడును అని జహీరాబాద్ టౌన్ సీఐ శివలింగం హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు




కొల్చారం (ప్రజాజ్యోతి )

మండలపరిధిలోని పోతం శెట్టి పల్లి ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం నాడు ఏ ఎస్సై వాణి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని, ఎవరైనా అక్రమ రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాల పై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ద్వీచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో,పిసి లు శంకర్ రావు, ప్రభాకర్, యాదమ్మ , సిబ్బంది ఉన్నారు.

## జనాభా దామాష భారత రాజ్యాంగానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ జరగాలి

**- రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఎకసభ్య కమిషన్ ఛైర్మన్ కు వినతిపత్రం**

పరిగి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఎకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ శమీమ్ అక్తర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎస్సీ సామజిక అభివృద్ధి జరగలనంటే జనాభా దామాష భారత రాజ్యాంగానికి అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ జరగాలని వినతి పత్రాన్ని అందజేశారు. పరిగి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ నాయకులు పరిగి మాజీ మార్కెట్ చైర్మన్ అంతిగారి సురేందర్, దామగుండం జేఏసీ చైర్మన్ దేవనోని గుడా వెంకటన్న, జేఎసి రవికుమార్, పూడూరు మండల నాయకుడు ముక్కంటి, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, సాలేటి వెంకట్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## పరిగి పట్టణ మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం

- పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ - మెప్మా



పరిగి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర విజయోత్సవ సందర్భంగా పరిగి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో మంగళవారం పరిగి పట్టణ మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పురపాలక కమిషనర్ వెంకటయ్య, మెప్మా పీడీ రవి కుమార్, టీఎంసీ వెంకటేష్, సీఈఓ భాగ్యలక్ష్మి, మహిళా సంఘం అధ్యక్షులు నరసమ్మ, వివిధ వార్డుల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యవసాయ రంగంపై అవగాహన

-వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన మోడల్ స్కూల్ విద్యార్థులు




తాండూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం జినుగుర్తి గేట్ వద్ద గల తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వృత్తి విద్య శిక్షణలో భాగంగా వ్యవసాయ రంగంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. దీంతో విద్యార్థులకు వ్యవసాయ రంగంపై మరింత అవగాహన కల్పించేందుకు గాను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి సమక్షంలో బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలతో పాటు వోకేషనల్ కోర్స్ ఇంచార్జి ఉపాధ్యాయుడు సాయి కిరణ్ నేతృత్వంలో విద్యార్థులకు వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించేందుకు తాండూరు పట్టణ శివారులోని వ్యవసాయ పరిశోధన స్థానంను మంగళవారం రోజు సందర్శించారు. దీంతో అక్కడ వ్యవసాయ శాస్త్రవేత్తల తో పలు విషయాలను తెలుసుకున్నారు. పంటల సాగు ప్రత్యామ్నాయ పంటల విధానం వంటి వాటిపై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా తగు సమాచారాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించమని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి వెల్లడించారు.ఇట్టి కార్యక్రమములో సుస్మిత క్రాంతి,పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## రైతు వేదిక సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

కొడంగల్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ మండలం పర్సాపూర్ గ్రామ రైతు వేదిక లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏ ఈ ఓ లతో మండలం లో ప్రస్తుతం జరుగుతున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాల విషయాలు చర్చిస్తూ వడ్ల కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే రైతు వేదిక లో ప్రతి వారం జరుగుతున్న విసి లో ప్రతి ఏ ఈ ఓ ఎక్కువ మంది రైతులను తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ఇస్మాక్ హెరాల్డ్, శ్రీపతి రెడ్డి, సుమ, పావని, అశ్విని, మరియు రైతులు పాల్గొన్నారు .

# బాలిక మిస్సింగ్ కేసును చేదించిన కరన్ కోట్ పోలీసులు

-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

తాందూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:

తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన 9 ఏళ్ల బాలిక గత నెల 22న కిరాణా దుకాణం కి వెళ్లి వస్తానంటూ పోయిన బాలిక ఇంటికి తిరిగి రాలేదంటూ బాలిక స్వాతి అమ్మమ్మ బక్క లాలమ్మ కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సీరియస్ గా తీసుకున్న కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తప్పిపోయిన బాలిక ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తీవ్రంగా ప్రయత్నాలు చేశారు . అప్పట్లో పాప ఆచూకీ కోసం సిసి ఫుటేజ్ లో సేకరించిన ఫోటో తో పాటు బాలిక ఇంట్లో లభించిన మరో ఫోటోను ప్రింటింగ్ తీయించి కనిపించిన ప్రయాణికులకు ఫోటోలు చూపించి బాలికను వెతికించిన తీరును చూసిన స్థానికులు పోలీసుల అన్వేషణ పై ప్రశంసలు కురిపించారు. అదేవిధంగా అప్పట్లో పలు పోలీస్ స్టేషన్లకు సైతం పాప ఫోటోలను పంపించడంతో సోమవారం రోజు హైదరాబాదు ప్రాంతంలోని ఓ పోలీస్ స్టేషన్ వద్ద తాండూర్ లో మిస్సింగ్ అయిన పాప ఆచూకీ దొరికినట్లు సమాచారం వచ్చింది. దీంతో కరన్ కోట్ పోలీసు బృందాలతో వెళ్లి బాలికలను తీసుకొచ్చి మిస్సింగ్ అయిన పాప హైదరాబాదులో లభించిన పాప ఒక్కరే కావడంతో వికారాబాద్ సఖి సెంటర్ ప్రతినిధులకు అప్పగించినట్లు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. దీంతో మిస్సింగ్ అయినా పాప కేసు సుఖాంతమైందని పలువురు అభినందనలు తెలుపుతున్నారు.




# సీఎం కప్ గేమ్స్ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన దిర్సంపల్లి, మోత్కూర్ విధ్యార్థులు,యువకులు





దోమ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :

మండల కేంద్రంలో సీఎం కప్పు మండల స్థాయి ముగింపు పోటీలలో,దిర్సంపల్లి,మోత్కూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో గెలుపొందినందుకుగాను దిర్సంపల్లి ప్రధానోపాధ్యాయులు బి.వెంకటయ్య, మోత్కూర్ ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్,దిర్సంపల్లి వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్,మోత్కూర్ వ్యాయమ ఉపాధ్యాయుడు నర్సింలు విద్యార్థులను అభినందించారు.ఈ క్రీడలలో కొ-క్కో గర్ల్స్ మొదటి ప్రైజ్ దిర్సంపల్లి ఉన్నత పాఠశాల,కొక్కో బాయ్స్ మొదటి ప్రైస్ దిర్సంపల్లి ఉన్నత పాఠశాల,కబడ్డీ బాయ్స్ దిర్సంపల్లి మొదటి ప్రైజ్ ,అలాగే 100 మీటర్స్ ఫస్ట్ ప్రైస్ సంగీత,200 మీటర్స్ ఫస్ట్ ప్రైస్ సంగీత,100 మీటర్స్ బాయ్స్ లో ఫస్ట్ ప్రైస్ వినయ్,200 మీటర్స్ లో బాయ్స్ సెకండ్ ప్రైస్ భరత్ ,బహుమతులు సాధించారు. ఇలాంటి ప్రైజులు భవిష్యత్తులో ఇంకా సాధించాలని విద్యార్థులు మంచి క్రీడాకారులుగా ఎదగాలని దిర్సంపల్లి గ్రామానికి చెందిన యువకులు ,గ్రామస్తులు ప్రతి ఒక్కరు వారిని అభినందించారు.అలాగే మోత్కూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు వాలీబాల్ గర్ల్స్ సెకండ్ ప్రైజ్,కబడ్డీ బాయ్స్ సెకండ్ ప్రైస్,కబడ్డీ గర్ల్స్ సెకండ్ ప్రైజ్,కోకో గర్ల్స్ సెకండ్ ప్రైజ్ గెలుపొందారు.మోత్కూర్ వ్యాయమ ఉపాధ్యాయుడు నర్సింలు, హెచ్ఎం మల్లేశ్వర్ గారు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు ఇంకా భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ మహేష్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,ఉపాధ్యాయులు,విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న అందరివాడు

దోమ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :

మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న 134 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కే రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల కోసం పండుగ సాయన్న ఎంతో సేవలు చేశారని, నాటి రజాకారులు, పెత్తందారుల అరాచాకాలపై తిరుగుబాటు చేసిన గొప్ప సామాజిక పోరాట యోధుడు అని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తి ని నేటి సమాజంలోని యువకులు పుణికిపుచ్చుకొని సమాజంలో జరిగే అన్యాయాలపై పోరాడవల్సిన అవసరం ఎంతో ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఆనంద్, జి.మొగులయ్య, సంపల్లి చందు, లింగయ్య, గుర్రప్ప, చెన్నయ్య, రామచెంద్రయ్య గౌడ్, సుధాకర్, ఎల్ల శ్రీనివాస్, బైండ్ల చెంద్రయ్య, ఈడ్గి శ్రీను,రాములు,శంకరయ్య,శేఖర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**కొడంగల్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి న్యూస్:**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలను ఇవ్వాలని ఆదేశించడం తో మంగళవారం కొడంగల్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్ తెలుపుతూ రూ. 4 వేలకోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ కోర్సులలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో వివిధ కళాశాలలో ఉత్తీర్ణత ధ్రువ పత్రాలు ఇవ్వకపోవడంతో విద్యార్థిని విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని 16 లక్షల 75 వేలమంది విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు, అదేవిధంగా బీసీ గురుకుల హాస్టల్లకు, బీసీ గురుకుల కళాశాలలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని, బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసినందువలన విద్యార్థులు తీవ్రంగా



నష్టపోయారని . ప్రస్తుత ప్రభుత్వమైన వెంటనే బీసీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రము ఇవ్వడం జరిగిందని నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో భీమ్ రాజ్

ఇట్లు

మన్నె బస్వరాజ యాదవ్ ,తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు.

భీమ్ రాజు చంద్రశేఖర్ గౌడ్ ,హనుమయ్య యాదవ్ ,తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం మూరత్వం

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**

**- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సీఎం రేవంత్ రెడ్డి మూరత్వానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల తలరాతలు మారుస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారన్నారు.తెలంగాణ తల్లి వెనుకబడ్డ విగ్రహం మార్పు పేరుతో తెలంగాణ చరిత్ర, అస్థిత్వంపై సీఎం దాడి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ తల్లి అంటే ఒక దేవత మూర్తి అని దేవత మూర్తి కిరీటం లేకుండా ఉంటుందా..? అని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వ చిహ్నం మన తెలంగాణ తల్లి అని అన్నారు. తెలంగాణ చారిత్రక నేపథ్యం సాంస్కృతిక వారసత్వం గురించి సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ తల్లి వెనుకబడ్డ ప్రాంతానికి గుర్తుగా కలహీనంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ప్రచారం చేస్తున్నట్టుగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగినప్పుడు తెలంగాణ తల్లి విగ్రహంపై ముసుగు వేసే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్ సెక్రటేరియట్ ఆవరణలో పెట్టింది తెలంగాణ తల్లి విగ్రహం



కాదని.. అది కాంగ్రెస్ పార్టీ తల్లి విగ్రహం అని మండిపడ్డారు. రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు. కేసీఆర్ పై ద్వేషం, అసూయతో తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే చరిత్ర క్షమించదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం బాధాకరమైన విషయమని, అక్రమ అరెస్టులు పథకాల పేర్లు మార్పు తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి రాజు, విగ్నేష్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు వెంకటేష్, ఫయాజ్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ముడిమ్యాల మాజీ ఉపసర్పంచ్ షేక్ అరిఫ్ మియా, కృష్ణ, అను బాయ్, ఎల్లన్న, శ్రీనివాస్ రెడ్డి, పృద్వి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహా మార్పు పై నిరసన

**మొయినాబాద్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల కేంద్రంలో సీనియర్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఆస్థిత్వం, ఆత్మ గౌరవం, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష ను రగిలించిన తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం దుర్మార్గం. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ కాంగ్రెస్ తెలంగాణ తల్లిని సకల మర్యాదలతో గాంధీ భవన్ కు తరలించి, మా స్వరాష్ట్ర తెలంగాణ తల్లి ని అంగరంగ వైభవంగా అదే సచివాలయం లో ప్రతిష్టించి తిరుతాం.డిసెంబర్ - 09, 2009 తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచిన రోజు... తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాకారానికి ముందడుగు పడ్డ రోజు.అదానీ - రేవంత్ చీకటి ఒప్పందాలపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అక్రమ అరెస్ట్ రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోతో కూడిన టీషర్టులను ధరించి శాసనసభ



సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, దా రెడ్డి వెంకట్ రెడ్డి, రావుఫ్, జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్ కుమార్,భాస్కర్, అరవింద్ రజక, షరీఫ్, అంజాద్, ఖయ్యూం, చిన్న, గునుగుర్తి చిన్న, అమీర్, హలీం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాలలోకి ప్రవేశించిన అపరిచితుడు

**-పట్టణ పోలీస్ లకు ఫిర్యాదు చేసిన కళాశాల ప్రిన్సిపల్**

**తాండూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి :**



తాండూర్ పట్టణంలోని నర్సింగ్ కళాశాలలోకి మంగళవారం రోజు ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని కళాశాల ప్రిన్సిపాల్ విజయ రాణి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కళాశాలలోకి ప్రవేశించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ చెప్పారు. అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించడంతో మతిస్థిమితం లేక పోవడంతోనే కళాశాలలోకి ప్రవేశించినట్లు గుర్తించామని చెప్పారు. కర్ణాటక రాష్ట్రం చించోలి తాలూకా, కల్బురిగి జిల్లా కు చెందిన ఎండీ ఇమాం సాబ్ కు మతిస్థిమితం సరిగా లేదని దీంతో నర్సింగ్ కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించినట్లు గుర్తించమని చెప్పారు. అట్టి వ్యక్తి పైన మెంటల్ హెల్త్ కేర్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ప్రైవేట్ స్కూల్ బస్ ఢీకొని యువకుడు మృతి



**చేవెళ్ల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):**

సత్యసాయి గ్రామర్ హై స్కూల్ బస్ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం మొండి వాగు గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ వయసు 22 తండ్రి మహమ్మద్ నయీమ్ పని నిమిత్తం పల్సర్ బండి టీజీ 07 కే 0906 ఎనికేపల్లి గేటుకి వెళుతున్న క్రమంలో తంగడ పల్లి నుంచి ఎనికేపల్లి వెళ్లే రోడ్డులో శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ బస్సు ఏపీ 28 టీసి5097 పల్సర్ బండిని మోడీ వెంచర్ సమీపంలో ఢీ కొట్టింది. ఇమ్రాన్ కు తలకు తీవ్రంగా గాయం కావడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. బస్సు అతివేగంగా రావడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఇమ్రాన్ తండ్రి నయీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చేవెళ్ల పోలీసులు తెలిపారు.

# ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు




**సంగారెడ్డి డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

ఆశ వర్కర్లు 18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మరియు తదితర హామీలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ పిలుపుమేరకు రాయికోడ్ లోని ఆశ వర్కర్లు వెళుతుండగా స్థానిక ఎస్సై నారాయణ ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం వారి సొంత పూచికత్తుతో వారిని వదిలి వేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నర్సాపూర్ శివంపేట(ప్రజాజ్యోతి)

అక్రమంగా తరలిస్తున్న 11 క్వింటాల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు.మంగళవారం శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల పరిధిలోని ఉసిరిక పల్లి గ్రామ శివారులో సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా ఏపీ 39 యుసి 8596 ఆటోను తనిఖీ చేయగా దాంట్లో 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించారు.ఆటోను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించడం జరిగింది.భువనగిరి ప్రాంతానికి చెందిన ధరావత్ లింగం రేషన్ బియ్యాన్ని చుట్టుపక్క గ్రామాలలో తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు విక్రయిస్తుంటాడు.ఇట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమని ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ తల్లి ని కాదని సవితి తల్లి విగ్రహం ని ప్రతిష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- న్యాల్కల్ మండలం మల్గి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలు**



జహీరాబాద్, డిసెంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )

మంగళవారం న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటీఆర్ మరియు మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు పిలుపు మేరకు తెలంగాణ తల్లికి పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న సచివాలయంలో ప్రతిష్టించిన విగ్రహం తెలంగాణ తల్లీ కాదు సవతి తల్లి అని తెలిపారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలి అనుకున్న వారు లేకుండా పోయినారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి గ్రామ ప్రెడెంట్ సిద్దా రెడ్డి వైద్యనాథ్ మైనార్టీ నాయకులు అఖిల్ ముజామిల్ సందీప్ దత్తు రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మండలంలోని ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

మొయినాబాద్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల పరిధిలోని ఆశా వర్కర్ల సమస్యల పై హెల్త్ డైరెక్టర్ ఆఫీస్ ముట్టడి సందర్భంగా ఆశ వర్కర్లను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీరికి మద్దతుగా రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా 18 వేల ఫిక్స్ వేతనం ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయించాలి అని అన్నారు.ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలను సీనియర్ నాయకులతో కలిసి వారికి మద్దతుగా సంఘీభావం తెలియజేశారు, వెంటనే ప్రభుత్వం స్పందించి మీరిచ్చిన హామీలో భాగంగా కనీస వేతనం 18 వేల రూపాయలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడు పోలీసుల దాడిలో గాయపడి, ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో వారికి మద్దతుగా సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, దారెడ్డి వెంకటరెడ్డి, ఎం.ఏ.రావుఫ్, జగన్మోహన్ రెడ్డి, పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్, భాస్కర్, అరవింద, షరీఫ్, సురేందర్ గౌడ్, ఖయ్యూం, అంజాద్, గునుగుర్తి చిన్న, అమీర్, తదితర నాయకులు కలిసి వారికి సంఘీభావం మద్దతు తెలియజేశారు.

# ఎంసి పల్లిలో పుస్తెలతాడు అపహరణకు దుండగుల యత్నం

**- మహిళ ప్రతిఘటించడంతో పరారైన దొంగలు**

శామీర్ పేట్, డిసెంబర్ 10,(ప్రజాజ్యోతి)

మూడుచింతలపల్లి గ్రామంలో పుస్తెల తాడు ఆపహరణకు గురైన ఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి గ్రామానికి చెందిన అత్తెల్లి బసవమ్మ (54) రోజువారి లాగే పని నిమిత్తం తన వ్యవసాయ పొలం వద్ద ఆరబోసిన ధాన్యాన్ని నేర్పుతుండగా గుర్తు తెలియని ఇద్దరు దుండగులు అక్టీవ వాహనం పై వచ్చి ఆమె మెడలో నుంచి సుమారు 4 తులాల పుస్తెలు తాడును లాక్కొని వెళ్లే ప్రయత్నంలో ఆమె ప్రతిఘటించింది. అయితే బసవమ్మ మెడలోంచి 4తులాల పుస్తెల తాడు తెంపుకుని వెళుతుండగా బసవమ్మ పుస్తెలతాడును గట్టిగా పట్టుకోవడంతో పుస్తెల తాడు లోని కొంత భాగం (సుమారు మూడు తులాలు) ఆమె చేతిలో ఉండిపోయింది. మిగిలిన తులం బంగారం దొంగలు అపంహరించినట్లు పోలీసులు తెలిపారు.బ్లూ కలర్ స్కూటి పై వచ్చిన ఇద్దరు దొంగలు 25నుండీ 30సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. స్కూటీ నడిపే వ్యక్తి హెల్మెట్



ధరించాడని, వెనక ఉన్న వ్యక్తి మాస్క్ ధరించాడని పోలీసులు తెలిపారు.దొంగతనం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ దొంగలను ప్రతిఘటించిన మహిలను ప్రత్యేకంగా అభినందించారు. బసవమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించాలి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**- సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి వర్గీకరణ చేపట్టాలి**
**- ఎస్సీ వర్గీకరణను మాలలు అడ్డుకోవడం సిగ్గు చేటు**
**- పట్నంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి ) :

మాలలు ఎన్ని ఎత్తుగడలు వేసినా ఎస్సీ వర్గీకరణ ఆగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి వర్గీకరణ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఏబీసీడీ వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగల జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీంలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తా నుండి బాబా జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు డబ్బులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి బాబు జగ్జీవాన్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాదిగ జెఏసీ నాయకులు బోసుపల్లి ప్రతాప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మందకృష్ణ మాదిగ మాట్లాడారు... వర్గీకరణ సాధన చివరి దశలో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణని చేపట్టాలని డిమాండ్ చేశారు. 30 ఏండ్లుగా ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా నాయకత్వంలో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించామన్నారు. ఉద్యమంలో ఎంతోమంది మాదిగలు అమరులు కావడం జరిగిందన్నారు. మాదిగల న్యాయమైన డిమాండును సుప్రీంకోర్టు గౌరవిస్తూ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చిందన్నారు.హైదరాబాదుకు కూత వేటు దూరంలో ఉన్న ఇబ్రహీం పట్నం మాదిగలు అత్యధికంగా ఉన్న ప్రాంతం ఈ మాదిగలే అనేక సామాజిక ఉద్యమాల్లో ముందు వరుసలో ఉండి ఎన్నో న్యాయపోరాటాలకు సైతం నాయకత్వం వహించారన్నారు.



అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టే మొదటి రాష్ట్రం తెలంగాణ అని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగ అవకాశాలు మాదిగ కులాలకు దక్కడం లేదని, లాల్ బహదూర్ కమీషన్ రిపోర్ట్ ప్రకారం అందరికీ ఉద్యోగ అవకాశాలు చెందాలని రిపోర్టులో ఉన్నట్లు గుర్తు చేశారు. దళితుల్లో అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నదే మా ఆశయం అన్నారు. పీడిత కులాలను ఏకం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్న మాలలు మనువాధులని అభివర్ణించారు. అగ్రకులాల్లో అంబేద్కర్ వాదుల సంఖ్య పెరుగుతుందని, మాలలో మనువాధుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణను మాలలు అడ్డుకోవడం సరికాదని అన్నారు. మాలలు ఎన్ని ఎత్తుగడలు వేసినా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఆశా భావం వ్యక్తం చేశారు. అందుకు మాదిగలు ఐక్యంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణను కాలయాపన చేయకుండా వెంటనే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగను గజమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, జేఏసి నాయకులు బోసుపల్లి ప్రతాప్, మంద సురేష్, కొండ్రు ప్రవీణ్, బచ్చుగల్ల రమేష్, బండిమీద కృష్ణ, బోడ కృష్ణ, భాస్కర్, రావుగల్ల బాబు, ముత్యాల శివకృష్ణ, మేతరి కుమార్, మాజీ ఎంపీపీ క్రుపేష్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# కుంట్లూరు పెద్ద చెరువులో హైడ్రా అధికారుల సర్వే

**చెరువు కబ్జాకు గురైందంటూ హైడ్రాకు కళ్లెం వెంకట్ రెడ్డి ఫిర్యాదు**

**పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ ను సస్పెండ్ చేయాలి,సిపిఐ**

**చెరువు కబ్జా ఆరోపణలు అవాస్తవమని కొట్టి పారేసిన విజయ శేఖర్ రెడ్డి**





**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 185 లోని 92 ఎకరాల విస్తీర్ణం గల కుంట్లూరు పెద్ద చెరువు కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారంటూ రైతు కళ్లెం వెంకట్ రెడ్డి హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం హైడ్రా ఇన్స్పెక్టర్ ఆదిత్య, హైడ్రా ఎమ్మార్వో హేమామాలిని పెద్ద చెరువు ప్రాంతాన్ని సర్వే చేయడానికి అక్కడకు చేరుకోగా చామ విజయ శేఖర్ రెడ్డి అతని కుటుంబ సభ్యులు సర్వే ప్రభుత్వ సిబ్బందితో చేయించాలని, ఒక ప్రైవేట్ వ్యక్తితో చెరువు సర్వే ఎలా చేయిస్తారని హైడ్రా అధికారులను ప్రశ్నించారు. దీంతో హైడ్రా ఇన్స్పెక్టర్ ఆదిత్య మాట్లాడుతూ సర్వే నుండి ప్రైవేటు వ్యక్తిని తొలగించి ప్రభుత్వ సిబ్బందితో సర్వే చేయిస్తామని తెలిపారు. అంతకుముందు రైతు కళ్లెం వెంకటరెడ్డి మాట్లాడుతూ చామ విజయ్ శేఖర్ రెడ్డి చెరువును కబ్జా చేసి తమ పొలానికి రోడ్డు వేసుకుంటున్నాడని,పెద్ద చెరువు రోజు రోజుకు కబ్జాలకు గురై చిన్న చెరువు గా మారుతుందని హైడ్రా అధికారులు దీనిపై స్పందించి కబ్జాకు గురవుతున్న చెరువును సంరక్షించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హైడ్రాకు సర్వాధికారాలు కల్పించి హైదరాబాద్ నగరంలో మూసి సుందరీకరణకు నడుం బిగించడం,కబ్జాకు గురవుతున్న చెరువులు కుంటలను సంరక్షించేందుకు నడుం బిగించడాన్ని సిపిఐ పార్టీ స్వాగతిస్తుందన్నారు. హైడ్రా వచ్చిన తర్వాత కూడా 15 రోజుల నుండి 95 ఎకరాల ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్న ఒక శిఖం భూమిలో కిలోమీటర్ మేర 40 మీటర్ల వెడల్పుతో రోడ్డును వేసి చామ విజయ శేఖర్ రెడ్డి కబ్జా చేశారని,దానికి గత సంవత్సరం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కమిషనర్ పాలనాపరమైన కౌన్సిల్ తీర్మానం చేసినట్లుగా తీర్మానం కాపీ తీసుకొని రోడ్డు నిర్మాణానికి ఆగమేఘాలపై 20 లక్షల రూపాయలునిధులు మంజూరు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శిఖం భూమిని కబ్జా చేయడానికి వారికి ఎవరుహక్కు ఇచ్చారని,అలాంటి పరిస్థితి వస్తే ఇక్కడ ప్రజలు నివసిస్తున్న ప్రజా ప్రయోజనాల దృష్ట్యా జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ అధికారులు అనుమతి ఇవ్వవచ్చునన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కమిషనర్ ఏ ప్రజా ప్రయోజనాలను ఆశించి తీర్మానం చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కమిషనర్ ను సస్పెండ్ చేయాలని, అవసరమైతే ఇరిగేషన్ మంత్రిని,సీఎం రేవంత్ రెడ్డి ని కలుస్తామని,అసెంబ్లీ సమావేశాల్లో సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ విషయాన్ని ప్రస్తావిస్తారన్నారు. అనంతరం చామ విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ వంశపారంపర్యంగా రెండు సర్వే నెంబర్లలో 28 ఎకరాలు ఉన్నదని, చెరువుల్లో మట్టిని ఉచితంగా తీసుకుపోవచ్చునని తెలంగాణ ప్రభుత్వం చెప్పిందని, అందుకే తాను మట్టి తీసుకున్నానన్నారు. కుంట్లూరు ఎస్సీ కాలనీ వయ రేడియల్ కాలనీ వెళ్లేందుకు తన సొంత పట్టా భూమి నుండి వెళ్లేందుకు రోడ్డు ఉన్నదని,పట్టా భూమి 267 లో ఒక్క ఫ్లాట్ కూడా అమ్మలేదని అయినా ప్రజల సౌకర్యార్థం రోడ్డుకు వదిలి పెట్టానన్నారు. నాగలితో దున్నే రోజులు పోయాయని, ప్రతి పొలం దగ్గరికి ట్రాక్టర్ వెళ్లాలని అందుకు కనీసం 20 ఫీట్ల రోడ్డు అవసరం అన్నారు. తనపై ఆరోపణలు చేసిన వ్యక్తి కుంట్లూరు సర్వేనెంబర్ 24 ప్రభుత్వ భూమి రెండు ఎకరాలు 1997 లోనే వాళ్లు అప్పిలు చేశారని, దాని ఆర్డర్ కొట్టివేయడం జరిగిందని, హైకోర్టుకు వెళ్లినా కూడా క్యాన్సిల్ చేయడం జరిగిందన్నారు, సర్వేనెంబర్ 24 ప్రభుత్వ భూమి కుంటలో నాగరాజు అనే వ్యక్తి 59 జీవో కింద వీఆర్వో సంతకం లేకుండానే 300 గజాలు బిల్డింగ్ కట్టుకొని క్రమబద్ధీకరణ చేయడం జరిగిందన్నారు. రెండు ఎకరాల భూమిపై కోర్టులో పిల్ వేయడం జరిగిందని, ఇప్పటివరకు ఏ చర్య లేదన్నారు. హెచ్ఎండిఏ కు వెంకట్ రెడ్డి దరఖాస్తు చేసుకోగా దీనిపై సర్వే చేసి చర్య తీసుకోమని వ్రాశారని, మళ్లీ 20 రోజుల తర్వాత పర్మిషన్ ఇవ్వమని వ్రాశారన్నారు. తన భార్య వైస్ చైర్మన్ కుంటలు చెరువులు కాపాడమని పిల్ వేస్తే ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఎలా ఇచ్చారని తాను ప్రశ్నించానన్నారు. తాను సర్వేనెంబర్ 238,239 కు పట్టాదారునని తానే సర్వే పెట్టుకున్నాను అని తెలిపారు.

# హుస్నాబాద్ కు ప్రాధాన్యత కల్పిస్తా... గౌరవం పెంపొందిస్తున్న

**రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు**

**బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్**






**హుస్నాబాద్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** సంవత్సరం క్రితం ఇచ్చిన మాట ప్రకారం హుస్నాబాద్ కు ప్రాధాన్యత కల్పిస్తా... గౌరవం పెంపొందిస్తున్న అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం నాగారం చౌరస్తాలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1986 లో డిగ్రీ కాలేజి విద్యార్థి బొమ్మ వెంకన్న చొక్కారావు కు శిష్యుడు కాలేజి కొట్లాట లో వాళ్ల దగ్గరకు పోయేదన్నారు. 1987 లో విద్యార్థి నాయకుడిగా గెలిచాం అన్నారు. 1991-92 లో ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడిగా ఈ ప్రాంతానికి వచ్చానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతం బొమ్మ వెంకన్న, కమ్యూనిస్టు పార్టీ దేశినీ మల్లయ్య తో సంబంధాలు ఉండేవన్నారు. బొమ్మ వెంకన్న కు ఘన నివాళులు అర్పించారు. బొమ్మ వెంకన్న, దేశినీ మల్లయ్య, బొప్పరాజు లక్ష్మీకాంత రావు ల విగ్రహాలు పెట్టుకుందాం అన్నారు. వారు ఇచ్చిన మార్గదర్శకత్వంతో మీరు ఇచ్చిన ఆశీర్వాదంతో గెలిచాం మంత్రి అయ్యా అన్నారు. ఏదైనా శుభకార్యాలకు లెటర్స్ పంపిస్తుంటా ఇది బొమ్మ వెంకన్న దగ్గర నుండి నేర్చుకున్న అన్నారు. నా దగ్గరకు ఏ లెటర్ వచ్చిన దానికి స్పందిస్త నా రాజకీయ గురువు చెప్తుందే ప్రజలతో ఉండాలన్నారు. ఇండిపెండెంట్ గా గెలిచిన జగపతి రావుకు వ్యతిరేకంగా బొమ్మ వెంకన్న మేమంతా కలిసి అనేక కార్యక్రమాలు చేపట్టాం అన్నారు. ఇక్కడ కాంగ్రెస్ సీపీఐ అనేక ఘర్షణలు ఉండేవన్నారు. చాడ వెంకటరెడ్డి, బొమ్మ వెంకన్న కలిసి సామరస్య వాతావరణం ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గ అంశాలకు చాడ వెంకటరెడ్డి సలహాలు సూచనలు చేస్తుంటారని మాజీ ఎమ్మెల్యేలు సతిష్ బాబు, ప్రవీణ్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ను కూడా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు సూచనలు అడుగుతున్నాం అన్నారు. రాజకీయాలు వేరు అభివృద్ధి వేరన్నారు. గౌరవెల్లి కుర్చీ వేసుకుని కడతా అన్నారు ఏమైందన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచ వరదకాలువ ద్వారా నిల్లెత్తిపోస్తాం గౌరవెల్లి గండి పల్లి ప్రాజెక్టు. ఎప్పుడో పూర్తి కావాల్సిందని 430 కోట్లు గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలకు కేటాయించుకున్నాం రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కి నిధులు కేటాయించలేదని త్వరలోనే కాలువకు పూర్తి చేస్తం.. ఈప్రాంత రైతాంగానికి నీళు అందిస్తాం అన్నారు. చౌటపల్లి ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం మీ అందరి ఆమోదంతో మాత్రమే అక్కడికి పోతాం మీకు ఒక పైసా అన్యాయం చేయం అక్కడ పారిశ్రామిక కారిడార్ సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. విద్యా వైద్యం ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నాం అన్నారు. వైద్యం కోసం మరో 150 పడకల ఆసుపత్రికి అదనంగా తెచ్చాం అన్నారు. గతంలో ఇచ్చిన నాయకుల స్ఫూర్తి తో ముందుకు పోతున్నామన్నారు. బొమ్మ వెంకన్న చూపే ప్రేమ అభిమానం చిరస్థాయిగా ఉంటుందన్నారు. హుస్నాబాద్ ను ఆదర్శ నియోజకవర్గంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు పోతున్నామని స్టేడియం, ఎల్లమ్మ చెరువు, బస్ స్టాండ్ ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

